SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

3035 18

ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక చందా వివరాలు
సంవత్సరం చందా 54—00
అర్ధ సంవత్సరం 27—00
త్రైమాసికములు 13—50
నెల చందా 4—50
మేనేజరు, ఆంధ్రపత్రిక.

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం ** విజయవాడ మంగళవారం 14—7—1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 104 6 పుటలు 12 పైసలు

పంజాబ్‌లో సంత్ అకాలీదళ్ కొత్తకాంగ్రెసుల సాన్నిహిత్యం

ఢిల్లీలో చర్చలు సఫలమైనట్లు ముఖ్యమంత్రి బాదల్ వెల్లడి

చండీగఢ్, జూలై 13: ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతోను, ఇతర కాంగ్రెసు అగ్రనాయకులతోను పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశ్ సింగ్ బాదల్ గత మూడురోజులుగా జరిపిన చర్చల ఫలితంగా పంజాబ్‌లో అధికార పక్షమైన సంత్ అకాలీదళ్‌కు, అధికారకాంగ్రెసుకు మధ్య సాన్నిహిత్యం నెలకొన్నది.

ఈ విషయాన్ని శ్రీ బాదల్ నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు. నిన్నరాత్రి శ్రీ బాదల్ ఢిల్లీనుంచి ఇక్కడకు తిరిగి వచ్చారు.

సంత్‌అకాలీదళ్, కొత్త కాంగ్రెసుల మధ్య సన్నిహిత సహకారం నెలకొల్పుకునే విషయమై కేంద్ర నాయకులకు, తనకు మధ్య జరిగిన చర్చలు కేంద్రీకరించబడినవని ఆయన చెప్పారు.

రెండు పార్టీలను సన్నిహితం చేయాడానికి నేను చేసిన కృషి ఫలించివుదనే భావిస్తున్నాను. చర్చలు అత్యంత సుహృద్భావ పూర్వకమైన వాతావరణంలో జరిగాయి అని ఆయన అన్నారు.

అద్భుతప్రభావిలో మీ పార్టీ, కొత్త కాంగ్రెస్ కలసి పరిపాలన సాగిస్తాయా అని ఒక విలేకరి ప్రశ్నించగా, శ్రీ బాదల్ సమాధానమివ్వకుండా మమునం వహించారు.

మరొక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, ఢిల్లీలో తాను జరిపిన చర్చలలో సంత్‌అకాలీదళ్, కొత్త కాంగ్రెసులు విశ్రమప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలా లేదా అనే సమస్య ప్రస్తావనకు రాలేదని చెప్పారు.

ప్రజా స్వామ్య పక్షాల సహకారం

వ్యవస్థా కాంగ్రెస్ సూచనను జనసంఘ్ సమర్థించే అవకాశం

చండీగఢ్, జూలై 13: అఖిల భారత జనసంఘం కార్యవర్గం ఈ నెల 16, 17 లలో ఇక్కడ సమావేశమైనప్పుడు, దేశంలో జాతీయ ప్రజాస్వామిక పార్టీల మధ్య సహకారానికి వ్యవస్థా కాంగ్రెస్ చేసిన విజ్ఞప్తిని "సూత్రంగా ఆహ్వానించగలదు" అని కార్యవర్గ సభ్యుడు శ్రీ జె. పి. మథుర్ ద్వారా తెలుస్తున్నది.

శ్రీ మథుర్ నేడిచ్చిన విలేకరులతో మాట్లాడుతూ దేశంలోని విచ్ఛిన్నకర దోరణులను ఎదుర్కొనడానికిగాను జాతీయ వాద శక్తులు, ప్రజాస్వామిక శక్తులు సమైక్యం కావాలని జనసంఘం బొంబాయి సమావేశంలో తీర్మానించింది, దీనిని పాట్నా సమావేశంలో పునరుద్ఘాటన చేసింది కనక వ్యవస్థా కాంగ్రెస్ చేసిన తీర్మానపట్ల జనసంఘం అనుకూల వైఖరిని వ్యక్తం చేయగలదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

అఖిలభారత జనసంఘం సర్వసభ్య సమావేశం ఈ నెల 18,19 తేదీన ఇక్కడ జరుగుతుంది.

అకాలీదళ్ చర్చలు

చండీగఢ్, జూలై 13: అధికార పక్షమైన అకాలీదల్ అధిష్ఠాన వర్గం నేడిచ్చిన సమావేశమై అభ్యుదయ ఆర్థిక విధానాల ప్రాతిపదికపై "కొత్త కాంగ్రెసు అకాలీదల్ మధ్య వరవర సహకారం, సన్నిహితత్వం నెలకొల్పుకునే సమస్యలను పరిశీలించింది.

కనీస ఉమ్మడి కార్యక్రమం ప్రాతిపదికగా ఉభయ పార్టీలు రాజకీయమైన ఒప్పందానికి రావడాన్ని గురించి కూడా చర్చ జరిగినదని ఈ చర్చల అనంతరం ఆర్థికమంత్రి శ్రీ బల్వంత్‌సింగ్ విలేకరులకు చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశ్ సింగ్ బాదల్ ఢిల్లీలో కొత్త కాంగ్రెస్ నాయకులతో తాను జరిపిన సమాలోచనల సారాంశాన్ని అకాలీదల్— కొత్త కాంగ్రెస్ సన్నిహితత్వానికి గల అనుకూల పరిస్థితులను అధిష్ఠాన వర్గానికి వివరించారు.

ఢిల్లీ చర్చలలో వచ్చిన ప్రతిపాదనలను వివరించడానికి శ్రీ బల్వంత్‌సింగ్ నిరాకరించారు. ఇంకా చర్చలు జరగగలవని మాత్రం అన్నారు. కొత్త కాంగ్రెస్‌లో సన్నిహితంగా వుండే విషయమై అకాలీదల్ నాయకులలో భిన్నాభిప్రాయాలు లేవన్నారు.

సంత్ పతేసింగ్, సంత్ చనన్‌సింగ్, సురజిత్‌సింగ్‌బర్నాల్ జగదేవ్‌సింగ్, జీవాన్ సింగ్ ,ఉర్మాంగల్, బల్వంత్‌సింగ్ ఈ చర్చలలో పాల్గొన్నారు.

నిరాహారదీక్ష

సంత్ . అకాలీదల్ శాసన సభ్యుడు శ్రీ బిషన్‌సింగ్, "ఇంత సమైక్యతా" సాధనకు గాను పంజాబు శాసన సభ్యుల హోస్టలులో 72 గంటల నిరాహారదీక్షను ప్రారంభించారు. గురునానక్ విశ్వవిద్యాలయం వంటి స్వల్ప సమస్య పై బాదల్ మంత్రి వర్గాన్ని పతనం చేయరాదని శాసన సభ్యులు అందరికీ ఈయన విజ్ఞప్తి చేశారు.

కలకత్తాలో సైన్యం గస్తీ

కలకత్తా, జూలై 13: ఉభయ కమ్యూనిస్ట్ పార్టీల ఆధ్వర్యాన మంగళవారం జరిగే 'బంద్' వల్ల ఏర్పడగల పరిస్థితులను ఎదుర్కొనడానికి కలకత్తా నగరంలోను పొరుగు జిల్లాలలోను పెక్కు చోట్లకు నేడు సైన్యాలు వెళ్లాయి.

ముందు జాగ్రత్త కోసం నగరంలోను శివార్లలోను కొన్ని ప్రాంతాలలో సైనిక గస్తీ ఏర్పాటు జరిగినట్లు సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

—o:o—

14 మంది సాయుధ నక్సలైట్లు అరెస్టు

శ్రీకాకుళం జిల్లాలో

హైదరాబాదు, జూలై 13: శ్రీకాకుళం జిల్లాలోని పెద్దకొండ పర్వత ప్రాంతాలలో గాలింపుచేస్తూ పోలీసులు శనివారంనాడు 14 మంది సాయుధ నక్సలైట్లను అరెస్టు చేసినట్లు ఇక్కడి పోలీసు కార్యాలయాని వార్త చేరింది.

ఈ నక్సలైట్లు [illegible] కాల్పులు చేయగా, వారు దాకొని, చివరకు వారిని చుట్టుముట్టి పట్టుకున్నారు.

ఒక తుపాకి, బల్లెములు, కత్తులు, దేశవాళీ బాంబులు వీరి వద్ద పోలీసులు పట్టుకున్నారు.

—o:o—

ఇరాన్‌లో భూకంపం

టెహరాన్, జూలై 13: నేడు ఉత్తర ఇరాన్‌లో భూకంపం సంభవించి స్వల్ప నష్టం సంభవించింది అయితే ఎవరూ మరణించలేదు

సోవియట్ యూనియన్ సరిహద్దులోని అస్తారా పట్టణం అర్జెబిజ్కి పట్టణాలలో ఇళ్లు భూకంపం వల్ల దెబ్బ తిన్నట్లు తెలుస్తున్నది.

సిల్వర్‌పట్టి గ్రామంలో పోలీసుకాల్పులు: నల్గురిమృతి

జనం జరిపిన దాడిలో ఆరుగురు పోలీసు సిబ్బందికి గాయాలు

మద్రాసు, జూలై 13: మదురైకి పెంట్యమందికి పైగా జనం— వారిలో కొంత మంది వద్ద మారణాయుధాలు కూడా వున్నాయి— గుమికూడారని, వారు పోలీసు బృందాన్ని చుట్టుముట్టి దాడి చేయడం పోలీసులు కాల్పులు జరపడం జరిగిందని పోలీసు వర్గాలవారు చెప్పారు.

జనం జరిపిన దాడి మూలంగా పోలీసు బృందంలోని వారు ఆరుగురు గాయపడ్డారు.

గ్రామంలోని పరిస్థితి ఇప్పుడు మామూలు స్థాయికి వచ్చినట్లు పోలీసులు తెల్పారు.

మదురైలోని పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్, జిల్లా కలెక్టర్ గత రాత్రి సిల్వర్‌పట్టి వెళ్ళారు.

తగినంత పోలీసు బలగంతో జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఆ గ్రామంలో మకాం చేస్తున్నారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆర్. ఎం. మహాదేవన్ సిల్వర్‌పట్టి గ్రామానికి వెళ్ళే నిమిత్తం ఈ ఉదయం విమానంలో మద్రాస్ నుంచి మదురైకి బయలుదేరి వెళ్ళారు.

ఇజ్రేల్‌కు 8 జెట్ విమానాల సప్లయి

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ చేరక్షణశాఖకు రహస్య ఉత్తర్వు: న్యూస్‌వీక్ పత్రిక వెల్లడి

న్యూయార్క్, జూలై 13: ఇజ్రేల్‌కు ఎనిమిది ఫాంటమ్ జెట్ విమానాలను ఈ నెలలో సంపాలని అమెరికా అధ్యక్షుడు నిక్సన్ రక్షణశాఖకు ఉత్తర్వులు సంపారని 'న్యూస్‌వీక్' పత్రిక వెల్లడించింది.

ఈ విమానాలతోపాటు అత్యంత శక్తి వంతమైన ఎలక్ట్రానిక్ రాడార్ సామగ్రిని కూడా ఇజ్రేల్‌కు నౌకల ద్వారా పంపుతారు.

కొంతకాలం వరకు ప్రతినెల రెండు చొప్పు ఫాంటమ్ జెట్ విమానాలను పంపగలనని నిక్సన్ ఇజ్రేల్ ప్రభుత్వానికి హామీ యిచ్చారని కూడా న్యూస్‌వీక్ వెల్లడించింది.

సూయజ్ కాల్వ ప్రాంతంలో రెండు ఇజ్రేల్ జెట్ విమానాలను రష్యా సరఫరా చేసిన సామ్—2 రకం రాకెట్ల ప్రయోగించడం ద్వారా ఈజిప్టు దళాలు కూలి వేసిన పని గత వారంలో వార్తలు వచ్చిన తర్వాత ఫాంటమ్ జెట్ విమానాలను ఇజ్రేల్ సంపాలని నిక్సన్ నిర్ణయం తీసుకున్నారు.

అరబ్‌ల వ్యతిరేక భావం పెరుగుతుంది కాబట్టి ఆయుధాల సరఫరా వ్యవహారాన్ని రహస్యంగా వుంచడానికి నిక్సన్ ప్రభుత్వం ప్రయత్నించింది.

అత్యంత శక్తి వంతమైన రాడార్‌సామగ్రి గల 130 యూనిట్లు క్రిందటి వారంలోచే విమానాలలో ఇజ్రేల్‌కు పంపబడినవి ఇంతటి శక్తి వంతమైన సామగ్రి అమెరికా విమాన దళాలచే ఉత్తర వియత్నామ్‌పై బాంబింగ్ సందర్భంలో వినియోగించబడింది. సాశత్రువుల రాడార్ దృష్టిలో తనవిమానం పడినప్పుడు శక్తి వంతమైన ఎలక్ట్రానిక్ యంత్రం వోదకునికి హెచ్చరికగా సిగ్నల్ ఇస్తుంది. అప్పుడు వోదకుడు శత్రురాడార్ పరిధిలో నుంచి తప్పుకుంటాడు

ఇజ్రేలీలు నిజ్జస్తీ చేసిన రెండురోజులలో అమెరికా ఈ ఎలక్ట్రానిక్ సామగ్రి పంపింది. గతకొన్ని వారాలుగా మిగ్—21 రకం విమానాలు అధిక సంఖ్యలో ఇజ్రేల్ సమీపంలోని విమానాశ్రయాలకు తరలించబడుతున్నవి. 200-మంది ఈజిప్టు పైలట్లు రష్యాలో శిక్షణ పూర్తి చేసుకుని వచ్చినవారు స్వదేశానికి తిరిగి వచ్చినారు.

న్యూస్‌వీక్ పత్రిక వెల్లడించిన [illegible] లను నిరాకరించడానికి నిక్సన్, ప్రయత్నించగా అమెరికా విదేశాంగశాఖ [illegible] ఖోసెన్ సిస్కో అంగీకరించ లేదు.

ఇజ్రేల్ నిజ్జస్తీపై పెక్కు జెట్ విమానాలను అమెరికా సరఫరా చేస్తు[illegible] విదేశాంగ శాఖ ప్రతినిధి [illegible] శాంతి పరిష్కారం [illegible] చేస్తున్నందున, విమానాల [illegible] తాను మాట్లాడలేనని నిక్సన్ [illegible] "ఇజ్రేల్ భద్రతకు నిక్సన్ [illegible] మాటవాస్తవం. కాబట్టి ప్రభుత్వ [illegible] ఏమిటో అర్థం చేసుకోవచ్చు [illegible] చెప్పారు.

జనసమర్థప్రాంతంపై విమానం కూలగా 11 మంది మరణం

64 మందికి గాయాలు: ఢాంనగర్‌లో దుర్ఘటన

జాంసగర్, జూలై 13: భారత వైమానిక దళానికి చెందిన ఒక శిక్షణా విమానం నేటి ఉదయం యిక్కడి జనసమ్మర్ధం ఎక్కువగా వుండే ప్రాంతంలో కూలిపోయి, ముక్కలు ముక్కలయి పోయిన ఫలితంగా విమానం పైలెట్‌తో సహా 11 మంది వ్యక్తులు మరణించారు. వీరిలో ఇద్దరు స్త్రీలు. 64 మంది గాయపడ్డారు.

ఆకాశంలో ఎగురుతున్న ఈ విమానం అకస్మాత్తుగా ఒక మోటారు గరాజు, దాని పరిసరాల్లోని ఇండ్లపై కూలిపోయింది.

పెక్కు గృహాల పై కప్పులు, గోడలు దెబ్బతిన్నాయి. విమానంనుంచి ఎగిరిపడిన తునకలు పెక్కుమందికి తగిలాయి.

ఆ సమీపాన ఉన్న స్కూలు ఆవరణలో ఆడుకుంటున్న పెక్కుమంది బాలురు కూడా గాయపడ్డారు. గాయపడిన మరి 30 మందిని ఆసుపత్రిలో చేర్చడంజరిగింది.

రక్షణ, సహాయ కార్యకలాపాలకు తోడ్పడ డానికిగాను పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, వైమానిక సిబ్బంది, సైనిక సిబ్బంది హుటాహుటిన ప్రమాదస్థలానికి వెళ్లారు.

శిథిలాల తొలగింపు కార్యక్రమం కొనసాగుతున్నది. వాటిక్రింద మరికొన్ని మృతదేహాలు లభ్యం కావచ్చునని అధికారులు అనుకుంటున్నారు.

విమానం కూలి పోయే ముందు పెద్ద ధ్వని వినిపించిందని, దానితో పాటు విమానం వెనుక భాగంలో మంటలు లేచినవని, పరిసరాలలోని ప్రజలు తెలిపారు.

మంటలు కనిపించగానే పైలెట్ ఆ విమానాన్ని తీర ప్రాంతం వైపునకు తీసుకు పోవడానికి చేసిన ప్రయత్నం సఫలం కానట్టు కనిపిస్తున్నది.

దాంపల్ల ప్రాణాలు దక్కిన గరాజ్ యజమాని

గరాజు యజమాని దాహం కారణంగా ఆయన ప్రాణాలు దక్కాయి.

విమానం కూలిపడడానికి కొద్ది క్షణాలు ముందుగా ఆ గరాజు యజమాని చల్లటి పానీయం తాగి దాహం తీర్చుకొనడానికి బయటికి వెళ్లాడు. ఆయన వెళ్లిన వెంటనే విమానం కూలిపడి గరాజులోని అయిదుగురు కార్మికులు మరణించారు.

పక్క ఆవరణలో కట్టివేయబడివున్న అరడజను ఆవులు కూడా ఈ ప్రమాద కారణంగా ప్రాణాలు కోల్పోయాయి.

రైల్వే అధికారులపై గుంపు దాడి

జల్పాయ్‌గురి జిల్లా గ్రామంలో సంఘటన

కలకత్తా, జూలై 13: ఈశాన్య సరిహద్దు రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ డివిజనల్ ఇంజనీర్లను గత శనివారంనాడు జల్పాయ్‌గురి జిల్లా ఆలీపూర్‌ద్వార్‌లో కొందరు వ్యక్తులు కొట్టారని, యిక్కడి రాష్ట్ర పోలీసు ప్రధాన కేంద్రానికి వార్త అందింది.

ఆలీపూర్‌ద్వార్ జంక్షన్ వద్ద సబ్‌డివిజనల్ అధికారి సమక్షంలో పోలీసులు ఒక రైల్వే అధికారి ఇల్లు సోదాచేశారని, ఒక హత్యతో సహా పెక్కు నేరాలతో సంబంధంవున్న ఒక వ్యక్తిని అరెస్టు చేశారని, ఆ వార్త తెలియ జేసింది.

పోలీసులు అక్కడి నుంచి వెళ్ళిపోయాక ఆ ఇద్దరు అధికారులపైన ఒక గుంపు దాడి చేసింది. ఆ ప్రాంతంలో పోలీసు గస్తీ ఏర్పాటైంది.

పశ్చిమ ఆసియాలో రష్యా సేనలు

హీత్‌తో రోజర్స్ చర్చలు

లండన్, జూలై 13: పశ్చిమాసియాలో రష్యా సైనిక దళాల ఉనికి గురించి అమెరికా విదేశాంగ మంత్రి విలియమ్ రోజర్స్ బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్‌హీత్‌తో ఇక్కడ చర్చించారని బ్రిటిష్ వర్గాలు చెప్పారు. రోజర్సు లండన్‌లో రెండు రోజులుండి అనేకసమస్యలపై సంభాషణలు జరిపారు.

ఇద్దరు నాయకులు పశ్చిమాసియాపై అమెరికా శాంతి పథకం ఉద్రిక్తత ఆయుధాల పరిమితిపై అమెరికా—రష్యాల మధ్య చర్చలు, నాటో భవిష్యత్తు, ఆఫ్రికా పరిస్థితి మొదలైన అంశాలపై చర్చలు జరిపారు.

దక్షిణాఫ్రికాకు బ్రిటన్ ఆయుధ సరఫరా పునరుద్ధరణ విషయాన్ని ఇద్దరు నాయకులు నామమాత్రంగా ప్రస్తావించి వదలి వేశారని అధికారవర్గాల వారు చెప్పారు. ఎడ్వర్డ్ హీత్ వాషింగ్టన్ సందర్శన గురించి కూడా చర్చించారు. కాని చర్చలకు తేదీ ఇంకా నిర్ణయం కాలేదు.

భారతీయ భాషగా ఉర్దూ ప్రతిపత్తి

కేంద్రవిద్యామంత్రి డా. రావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 13:

ఉర్దూ భారతదేశభాష దేశంలోని అన్ని ప్రాంతాలలో ఆ భాష మాట్లాడుతారు అది ముస్లింల భాష అని దానిని అల్పసంఖ్యాక వర్గంతో ముడిపెడితే అది పెద్దదోషగు అవుతుందని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి. కె ఆర్. వి. రావు అన్నారు.

శ్రీ కిషన్‌చందర్ డాక్టర్ రజియా అక్బర్‌లు రచించిన రెండు ఉర్దూ గ్రంథాలను డా. రావు ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని అదబిట్రస్టు వారు వాటిని ముద్రించారు.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సమాచారమంత్రి శ్రీ ఎ.వాసుదేవ రావులు ఉత్సవానికి హాజరయినారు.

దేశంలోని వివిధ భాషల మధ్య సుహృద్భావం నెలకొల్పడానికే తమ కృషి అని డాక్టర్ రావు చెప్పారు. హిందీకి గాని ఉర్దూకు గాని ప్రత్యేకత యివ్వలేదన్నారు.

జాతీయ భాషగా ఉర్దూ భవిష్యత్తు దానిని ఏ మతం వారితోను ముడి పెట్టకపోవడంలో ఉన్నదని ఆయన అన్నారు. ఉర్దూ భారతీయభాష. దానిని యీ దేశ ప్రజలు ఎక్కువ మంది మాట్లాడుతారన్నారు అది ప్రత్యేకించి ఏ ఒక్క మతానికి చెందిన వారిది మాత్రమే కాదన్నారు.

తమిళనాడు, హైదరాబాదు, కేరళ గుజరాత్, బెంగాల్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, అస్సాం, బీహార్ దేశంలోని పలు అనేక ప్రాంతాలలోను ఉర్దూ మాట్లాడుతూ వస్తారన్నారు.

ఉర్దూ సహా ఎనిమిది పాఠ్య భారతీయ భాషలు అని, అవి అల్ప సంఖ్యాక వర్గం భాష అనే సమస్యే లేదని డాక్టరు రావు స్పష్టం చేశారు. అంతే కాదు ఇంగ్లీషు భారతీయ భాష అని అన్నారు. అది సంస్కృతం, పర్షియన్ భాషల మూల స్థానం గానుక.

అంటే ముస్లిం లీగు వారు ఉర్దూను ముస్లింలతో ముడి పెట్టారని అందువల్ల ఉర్దూ భాషకు చిక్కులు వచ్చాయని ఆయన అన్నారు. ఈ భాష పాము అయిన

(మిగతా 3 వ పేజీలో)

తెలంగాణాలో పబ్లిక్ పరీక్షలు

ఆగస్టు ఆఖరుకు ఫలితాల ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 13: తెలంగాణా ప్రాంతంలో ప్రస్తుతం జరుగుతున్న ఎస్.ఎస్.సి. హెచ్.ఎస్.సి., మల్టీపర్పస్, హయ్యర్ సెకెండరీ పబ్లిక్ పరీక్షల పేపర్లు దిద్దడం వచ్చేవారం ప్రారంభమవుతుంది. ఆగస్టు ఆఖరుకు పరీక్షా ఫలితాలు ప్రకటించగలరని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ పరీక్షల వల్ల విద్యా సంవత్సరంలో ఒక నెల విద్యా బోధన దాదాపు నిలిచిపోతుంది. దాదాపు అన్ని సెకెండరీ పాఠశాలలు పరీక్షా కేంద్రాలుగా ఉంటాయి. ఇన్విజిలేషన్ లేనివారు సెలవు అనుభవిస్తూ ఉంటారు.

స్పాట్ వాల్యుయేషన్‌కు ఎక్కువమంది ఉపాధ్యాయులు కావలసి వస్తారు. అందువల్ల ప్రధానోపాధ్యాయులు పాఠశాల మూసివేయవలసి వస్తుంది.

ఎస్.ఎస్.సి. పరీక్షలో ఉత్తీర్ణులయిన విద్యార్థులను సెప్టెంబరులో జూనియర్ కళాశాలలో జూనియరు ఇంటర్మీడియట్‌లో చేర్చుకొంటారు. మల్టీపర్పస్ పరీక్షలో ఉత్తీర్ణులయినవారికి విద్యాసంవత్సరం ఎప్పుడు ప్రారంభమయితే అప్పుడు నిర్ణయం కాలేదు. దాని ఉద్దేశ్యమేమ వివిధవిశ్వవిద్యాలయంవారు నిర్ణయించవలసి ఉంది.

రెండో విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న మల్టీపర్పస్ పరీక్షలు ఆపివి.

జూనియర్ కాలేజీల్లో 6,7 తరగతులు రద్దు

"ఆంధ్రపత్రిక ప్రతినిధి" హైదరాబాద్, జూలై 13:

ఆంధ్రప్రదేశ్‌లోని జూనియర్ కళాశాలలుగా నూర్చబడిన ఉన్నతి పాఠశాలల్లో 8వ తరగతికన్నా తక్కువ తరగతులు వుండరాదని, విద్యాశాఖ ఉత్తర్వు చేసినట్లు అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

హైస్కూలు తరగతులు వున్న జూనియర్ కళాశాలల్లో, పనిభారం తక్కువగా వున్న జూనియర్ కళాశాల లెక్చరర్లకు హైస్కూలు తరగతులనుకూడా అగ్రగించవచ్చునని, ప్రిన్సిపాల్స్‌కు ఆదేశాలు పంపడం జరిగింది.

జిల్లా పరిషత్ హైస్కూళ్ళు మునిసిపల్ సెకండరీ స్కూళ్ళు స్వాధీన సర్వస్వం. వాటిని జూనియర్ కళాశాలగా మార్చి ఆయా సంస్థల్లో సీనియారిటీ జాబితి, సంవిధాన వంటి షరతులకు అనుగుణమైన సిబ్బందిని ప్రభుత్వ సర్వీసులోకి తీసుకొనాలని విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశించారు. హైస్కూల్ స్థాయిలో పంజాబైన ఉద్యోగాల సంఖ్య పరిధితి లోబడి యిది జరుగుతుంది.

1969—70లో 170 జూనియర్ కళాశాలలు పంజూరైనాయి. ఇందులో ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన 86 కాగా తెలంగాణాకు సంబంధించినవి 84. జూనియర్ కళాశాలలుగా నూర్చబడిన హైస్కూళ్లలో, హైస్కూళ్ల తరగతులు ప్రభుత్వ ఆధీనత్వంలో బదలాయించబడిన పక్షంలో వల్ల ప్రస్తుత పాఠ్య పరిస్థితి ఏర్పాటుతుస్తుంది.

అంటేనా, పాఠ్యపథకాన్ని సరిపోలినా యుం: త్రాంగం లోపించడంవల్ల, జూనియర్ కళాశాలలు పెక్కు సమస్యలు ఎదుర్కొనవలసి వస్తున్నది.

ప్రభుత్వ కళాశాలలు సిబ్బంది చేసవిలో పని చేస్తారు. కాగా ఉస్మానియా విశ్వవిద్యాలయం సెలవులు ప్రకటించడంవల్ల, ఆ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న జూనియర్ కళాశాలలు పాటాల విషయంలో చాలా వెనుకబడి ఉంటున్నాయి.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మొదటి సంవత్సరం పరీక్షలు వచ్చే నెల జరగనున్నవి. పెక్కు కళాశాలల్లో మాత్రం పాటాలలో మూడవ వంతు మాత్రమే అయినాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధమైన జూనియర్ కళాశాలల్లో పాటాలు స్వల్పంగా అయినందున వాటి పరిస్థితి చాలా హీనంగా వున్నది.

—oo—

పద్మాసు, జూలై 13: డిసెంబర్ 6న జరుగబోయే పట్టభద్రుల నియోజకవర్గ శాసనసభ్యుల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా సవరణ పనులు ఆరంభమయినట్లు ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ కె. ఆర్. శాస్త్రి అధ్యక్షులుగా 100 మంది సభ్యులతో ఒక సంఘం ఏర్పడింది.

చిరుమామిళ్ల సర్పంచ్

40 ఏళ్లుగా వున్నవారు తిరిగి ఎన్నిక

హైదరాబాదు, జూలై 13: గుంటూరు జిల్లా నాదెండ్ల సమితిలోని చిరుమామిళ్ళ సర్పంచ్‌గా శ్రీ గాదె చినవెంకయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆయన గత 40ఏళ్లుగా ఈ గ్రామ సర్పంచ్‌గా వుంటున్నారు. గ్రామాభ్యుదయానికి, ముఖ్యంగా దీన హరిజనుల ఉద్ధరణకు ఆయన ఎంతగానో కృషి చేశారు. తుపాను బాధితులు సహాయ నిధి కింద నూరు హరిజన కుటుంబాలకు గృహనిర్మాణ సమకూరడానికి కూడా ఆయన కృషి ప్రధాన కారణంగా వుంది.

—o:o—

హైదరాబాదు, జూలై 13: 35 సంవత్సరాల జాతీయ, 26 ఏ అంతర్ రాష్ట్ర బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు 1971 జనవరి 9 నుంచి 16 వరకు హైదరాబాద్‌లో జరుగుతాయని, పోటీలను కమిటీ కార్యదర్శి శ్రీ జమ్మడ్‌పాండ్ నేడిక్కడ ప్రకటించారు.

ఏతే మ్యాచ్‌లు కొత్తగా నిర్మించిన బ్రోడార్ గేమ్స్ స్టేడియంలో ఈ పోటీలు జరుగుతాయి.

శ్రీమతి గాంధీతో ఫిర్యాబిన్ చర్చలు

న్యూఢిల్లీ, జూలై 13: సోవియట్ ఉపప్రధాని శ్రీ ఫెర్యూబిన్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నారు.

అంతర్జాతీయ వ్యవహారాలను గురించి, ప్రత్యేకించి ఇండో—చైనా గురించి భారత, సోవియట్ సంబంధాలను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

హనోయ్‌నుంచి వెడుతూ కొద్దికాలం యిక్కడ వుండడానికి వచ్చిన శ్రీఫిర్యూబిన్ ఈ వరకే విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌ను, విదేశాంగ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కవుల్‌ను కలుసుకున్నారు.

ప్రధానితో శ్రీ ఫిర్యుబిన్ పంద నిమిషాలపాటు చర్చలు జరిపారు. సంభాషణలో ముగిసిన వెంటనే ఆయన సత్రికా విలేకరులతో మాట్లాడుతూ, కంబోడియాలో అమెరికన్ దురాక్రమణ కారణంగా, అక్కడి పరిస్థితి చాలా క్లిష్టంగా తయారవుతున్నదని పేర్కొన్నారు.

భారత దేశంతో సోవియట్ యూనియన్ సత్సంబంధాలు కలిగివున్నదని, ప్రస్తుతం తాము జరిపిన సంభాషణలు భారత్‌తో కొనసాగించే మైత్రి పూర్వక సంప్రదింపులలో భాగమని ఆయన వివరించారు.

శ్రీ ఫిర్యుబిన్ యిక్కడ జరిపిన చర్చల సారాంశాన్ని వెల్లడించడానికి ఆయన నిరాకరించారు. ఈ చర్చలు సుహృత్పూర్వకమైన వని వారు పేర్కొన్నారు.

అయితే ఇండో చైనా సంస్కోభంనుంచి బయట పడడానికి ఉభయ వర్గాలు మార్గాలను అన్వేషించడం జరిగిందని, అభిజ్ఞ వర్గాల వారు తెలిపారు.

ఇండో—చైనా సమస్య విషయంలో పరిస్కారం కనుగొనడానికి హనోయ్ వైఖరిలో అనుకూలమైన మార్పు వచ్చినట్లు యిటీవలి నెలలో భారత్‌కు సూచనలు అందాయి. ఇండో—చైనాలో పరిణామాల విషయంలో ఉత్తర వియత్నాం తాజా అభిప్రాయాలను శ్రీ ఫిర్యుబిన్ భారత ప్రభుత్వానికి వివరించినట్లు తెలుస్తున్నది.

FREE BOARDING & LODGING
ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ స్కూలు
కావలి (పోస్టు) నెల్లూరు జిల్లా (Recognised by Govt. of A.P.)
మోటారు మెకానిజం : 1 సం.
విద్యార్థులు : 7వ తరగతి చదువు పూర్తి అయి వుండవలయును. వయస్సు 13 సం.ల నుండి 18 సం.ల. అధిక వయస్సు గలవారి విషయమై డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారి ఉత్తర్వులకు లోబడి ప్రత్యేక పరిస్థితులలో ప్రవేశము లీయబడును. శిక్షణ విజయవంతముగా పూర్తి చేసినవారు R. T. C. లోను మరియు అన్ని గవర్నమెంటు వర్క్‌షాపులలోను మెకానిక్కు ఉద్యోగములకు అర్హులగుదురు. వి[illegible] ఉచితభోజన వసతి సౌకర్యములు ఇవ్వబడును. అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ తీసుకొని వారు పై అడ్రసుకు రు 2 ఎం. ఓ. చేసి పొందవచ్చును. దరఖాస్తులు 25—7—70లోగా పంపుకొనవలయును.
ఎన్. కృష్ణమూర్తి, కరస్పాండెంట్.

ట్రయినింగ్

3 మాసములలో రేడియో&ట్రాన్సిస్టర్ మెకానిజంలో శిక్షణ వివరములకు విద్యార్థులు తెలపండి
భారత రేడియో ట్రయినింగ్ కాలేజి, 6th Line Arundal Pet, Guntur-2

క్రెయినింగు

అప్రెంటిస్ స్టేషన్‌మాస్టర్లు & టైర్‌మెన్ ఆపరేటర్ల ఉద్యోగములకు ట్రయినింగు పొందుటకు విద్యార్థులు వ్రాతెలువుతూ ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయుము. B. T & T. T College, Guntur—2 (Govt. Regd.)

ప్రకటన

రైతు సోదరులకు

మా వద్ద అన్నిరకముల ట్రాక్టర్లకు కావలసిన వ్యవసాయ పరికరములు విదేశి (Imported) 2—3 నాణ్యము మరియు డిస్కుప్లవులు న్యాయమైన సరసమైన ధరకు లభించును వివరములకు :
కాలర్‌మెకానికల్‌వర్క్సు, పోస్ట్ నెం: 6261, హనుమాన్‌పేట, విజయవాడ—3.

పేటెంట్లు కావలెను

1971 పిక్చర్ క్యాలెండర్లకు ఆర్డర్లు పొందుటకై పేటెంట్లు కావలెను. 200 పైబడి బార్డిన్ పోటీ చేయబడిన ఆకర్షణీయమైన పిక్చర్స్ గలవు వార్షిక పోటీ చేయబడిన చిత్రములు ఋతురచిత్రములు అందంగా చేయించుకొనుటకు లాభదాయకమైన కమిషన్ యిస్తాము Theres Calendars, P.B. No 157 Sivakasi.

వైద్యము

మూలవ్యాధి, అనల గండమూల, ఫిషర్, ఫిస్టులా, రక్తపోకు ఆయుర్వేద మందులతో 9, 10 రోజుల లోపు బాగుచేయ బడును. వైద్య ఎస్ కె పలి, అలంకార్ సినిమా, రూమ్ నం. I, 211, గోపాలకృష్ణ నాయకన్‌పేట, మద్రాస్—1.

తిరుపతి రైల్వే

గరిడి స్టేషన్ నందు అందుకొనబడు పార్శిళ్ల మీద వాళ్ళేజ్ వార్డులు పెలిస్కిపికిట్ పద్ధతి ప్రకారము ప్రవేశపెట్టబడుటకు 1970 ఆగస్టు 1 వ తేదీ నుండి గరిడి స్టేషన్‌నందు అందుకొనబడు పార్శిళ్ల మీద [illegible]కు శేష దినములోని భాగమునకు 50 కిలోగ్రాముల వరకు మీద విధించ వాళ్ళేజ్ వార్డులు పెలిస్కిపికిట్ పద్ధతి [illegible]ంద మరీంచిన ప్రకారము వుండ [illegible] జరుగుతుంది. [illegible] జరుగుతుంది. [illegible] జరుగుతుంది.

అమెరికా ప్రతిపాదనలపై ఈజిప్టు మంత్రివర్గం చర్చలు

పశ్చిమాసియాలోని సైనిక రాజకీయ రంగాలలో తాజా పరిణామాల పరిశీలన

కైరో, జూలై 13: ఈజిప్టు మంత్రి వర్గం నిన్నరాత్రి ముక్కుడ సమావేశమై పశ్చిమాసియా సమస్య పరిష్కారానికి అమెరికా ప్రకటించిన ప్రతిపాదనలపై గంటన్నర సేపు చర్చించింది.

ఈ సమావేశంలోనే రాజకీయ, సైనిక రంగాలలోని తాజాపరిణామాలపై కూడా చర్చించారని అధికార వర్గాల వారు చెప్పారు. సమావేశానికి ఈజిప్టు ఉపాధ్యక్షుడు అన్వర్—ఎల్—సాదత్ అధ్యక్షత వహించారు.

మాస్కోలో సోవియట్ నాయకులతో నాసర్ జరిపిన చర్చలను సాదత్ మంత్రి మండలికి వివరించారు.

శాంతి సాధనకు అమెరికా చొరవ తీసుకున్నప్పటినుంచి ఇంతవరకు ఉపయోగంగలో జరిగిన మంతనాలను కూడా ఆయన వివరించారు.

అమెరికా ప్రతిపాదనలలో క్రొత్తవేమీ లేవని ఈజిప్టు అధికార ప్రతినిధి వాళ్ళ వింతిస్తున్నప్పటికీ విదేశాంగ మంత్రిత్వశాఖలో ఈ ప్రతిపాదనలపై దీక్షగా చర్చలు జరుగుతున్నట్లు తెలియవచ్చింది.

అమెరికా ప్రతిపాదనలు సంబంధములు ప్రారంభించడానికి వీలుగా పున్నాయి లేనిది విదేశాంగశాఖ పరిశీలిస్తున్నదని ప్రభుత్వ ప్రతినిధి అహమ్మద్ అబిస్ నిన్న పత్రికా గోష్ఠిలో చెప్పారు.

మాస్కోలో చర్చలు

ఈజిప్టు విదేశాంగ మంత్రి మహమ్మద్ రియాద్, సోవియట్ విదేశాంగమంత్రి అండ్రి గ్రోమికోతో నిన్న చర్చలు జరిపారని మధ్య ప్రాచ్య వార్తా సంస్థ విదేశీ వార్తా మాస్కోనుంచి వార్త పంపింది. అంతకుముందు శ్రీ రియాద్, సోవియట్ విదేశాంగ శాఖలో పశ్చిమాసియా వ్యవహారాల ఉపమంత్రి అయిన వ్లాదిమిర్ సిచెంకోతో గంటన్నర సేపు సంభాషణలు జరిపారు.

అధ్యక్షుడు నాసర్ మాస్కో శివారు గ్రామమైన బార్విఖాలో విశ్రాంతి తీసుకుంటున్నారు. శ్రీ రియాద్ శ్రీనాసర్‌కు తన చర్చల గురించి వివరించారు.

బార్విఖాలోని క్రెమ్లిన్ శానిటోరియంలో నాసర్ విశ్రాంతి తీసుకుంటున్నారని, అయన గురువారం వరకు సోవియట్ నాయకులతో చర్చలు జరపడం సాధ్యంకాదని అధికార వర్గాలవారు తెలియ చేశారు.

ఇజ్రేల్ విమానాల నష్టంపై కైరో ప్రకటన

టెలిఅవివ్ ఖండన

టెలిఅవివ్, జూలై 13: 12 మంది అధికారులు ప్రయాణంచేస్తున్న ఇజ్రేల్ గూఢచారి విమానాన్ని తాము కూల్చివేసినట్లు ఈజిప్టు చేసిన ప్రకటన అసంబద్ధమైనదని ఇజ్రేల్ ప్రధాన సైనిక ప్రతినిధి నిన్న వర్ణించారు. ఇది పూర్తిగా కట్టుకథ అని ఆయన అన్నారు.

ఈ సంవత్సరారంభంనుంచి 47 ఇజ్రేలీ విమానాలను తాము కూల్చివేసినట్లు ఈజిప్టు చేసిన ప్రకటనను ఆయన ఖండించారు. జనవరి 1 నుంచి లారు ఇజ్రేలీ విమానాలు మాత్రం నష్టపైనట్లు ఆయన చెప్పారు.

కైరో ప్రకటన

కైరో, జూలై 13 : 12 మంది అధికారులతో కూడిన ఇజ్రేల్ విమానాన్ని తాము కూల్చివేసినట్లు అరబ్ రిపబ్లికు నిన్న ప్రకటించింది. ఈ ఏడాది ఆరంభం నుంచి 47ఇజ్రేల్ విమానాలను తాము ధ్వంసం చేసినట్లు కూడా తెలిపింది.

ఇజ్రేల్ గూఢచారి విమానాన్ని కూల్చివేసినట్లు ఈజిప్టు సమాచార శాఖామంత్రి మహమ్మద్ సలీమ్‌మెట్టి జాన్ ప్రకటించారు. అయితే ఈ విమానాన్ని ఎక్కడ కూల్చివేసినది ఆయన తెలుపలేదు.

మద్రాసులో కుంభవృష్టి

మద్రాసు, జూలై 13: ఇక్కడ రాత్రి కుంభవృష్టి కురిసింది. పల్లపు ప్రాంతాలు జలమై పోయినాయి. చాలా రోడ్లు కూడా మునిగిపోయాయి. సంగంబాకం వాతావరణ కార్యాలయంలో 8.30—11.30 గంటల మధ్య 32.2 మిల్లిమీటర్ల వర్షం పడినట్లు నమోదైనది. రోడ్లజలమయమై పోవడంవల్ల రాకపోకలు విచ్ఛిన్నమైనాయి.

స్పెయిన్ మాజీ ఉపాధ్యక్షుడి మృతి

మాడ్రిడ్, జూలై 13: స్పెయిన్ మాజీ ఉపాధ్యక్షుడు జనరల్ ఆగస్టిన్ muనోగ్రాండెస్ మొన్న రాత్రి యిక్కడ మరణించారు. ఈయన 1962 నుంచి 67 వరకు ఉపాధ్యక్షుడుగా పని చేశారు. వీరి వయస్సు 74 సంవత్సరాలు

సౌదీ విమానం బలవంతంగా డమాస్కస్ మళ్లింపు

బీరూట్, జూలై 13: 140 మంది ప్రయాణికులున్న, సౌదీ అరేబియాకు చెందిన బోయింగ్—707 విమానం, తెలావీవ్ గగనపథంలో ప్రయాణిస్తుండగా, ఫెర్‌బాన్ అల్‌హార్బి అనే వ్యక్తి తుపాకిమాపి బెదరించి విమానాన్ని డమాస్కస్ వైపు మళ్ళించాడు.

మొన్నరాత్రి యీ విమానం యిక్కడకు చేరుకున్నది. అందులోని ప్రయాణికులు ఈ విషయం తెలిపారు. ఈ విమానం సౌదీ అరేబియా నుంచి బీరూట్ బయలు దేరింది.

సౌదీఅరేబియా, సిరియాల మధ్య జగడం కారణంగా సౌదీ విమానాలు సిరియా గగనతలంలో ప్రయాణించడం నిషిద్ధమని తెలిసి నప్పటికీ, ఆ విమానం టైలెట్ విమానాన్ని డెమాస్కస్ వైపు మళ్ళించ వలసి వచ్చింది.

విమానం డమాస్కస్‌లో దిగగానే, దానిని అటు మళ్ళించిన వ్యక్తి గాలిలో కాల్పులు జరిపాడని, ఒక సిరియన్‌కారు వచ్చి ఆ వ్యక్తిని కస్టడీలోనికి తీసుకున్నదని, ప్రయాణీకులు చెప్పారు. అతనిని పట్టుకున్నవారు కారులో అతన్ని తీసుకు పోయేముందు అతన్ని ముద్దు పెట్టుకున్నారని వారు తెలిపారు.

ఆ వ్యక్తి సౌదీ అరేబియాకు చెందినవాడని విశ్వసించబడుతున్నది. అతనిని యిలా చేయడానికి కారణం వెంటనే తెలియలేదు. కాని దర్యాప్తు పూర్తి అయిన తరువాత ఈ సంఘటన పై వివరాలతో కూడిన ప్రకటన వెలువడుతుందని, డమాస్కస్‌లో సిరియా అధికారులు తెలిపారు.

టికిప్పుడే ఈ వార్త అసిద్ధమయినట్లయితే రాష్ట్రాల అభ్యర్థులకు అయిదు శాతం సీట్లు కేటాయించడం ద్వారా తమ సూచనను అమలు జరుపవచ్చునని కమిటీ పేర్కొన్నది. ఈ కోటాను క్రమంగా పది శాతానికి పెంచ వచ్చును.

కొన్ని ప్రైవేట్ వైద్య కళాశాలలు డొనేషన్లు వసూలు చేస్తున్నవని తీసివేస్తే విద్య ప్రమాణాలు పడిపోయినవని, ఈ పద్ధతిని నిరోధించడం అవసరమని వైద్య విద్యా సంఘం సిఫారసు చేసింది.

వైద్య కళాశాలలో విద్య బోధన ప్రస్తుతానికి ఇంగ్లీషులోనే కొనసాగించాలని ఈ సంఘం ఏకగ్రీవంగా సిఫారసు చేసింది.

నిక్కెల్ కాడ్మియం బ్యాటరీల ఉత్పత్తి

రక్షణశాఖ పరిశోధనా సంస్థ కృషి ఫలితం

బెంగుళూరు, జూలై 13: విదేశాలనుంచి దిగుమతి చేసుకోవడానికి అయ్యేదానిలో సగం ఖర్చుతో భారత దేశం త్వరలో నిక్కెల్ కాడ్మియం బాటరీలను భారీ ఎత్తున తయారు చేసుకోగల స్థితిలో ఉంది.

రక్షణ శాఖకు చెందిన ఎలెక్ట్రానిక్సు, రాడార్ అభివృద్ధి సంస్థ దేశంలో ప్రప్రథమంగా ఈ బ్యాటరీల సమూనాను తయారు చేసింది.

ఆ సంస్థ డైరెక్టరు బ్రిగేడియర్ ఎస్. కె. మిల్వోత్రా నేడు ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఈ బ్యాటరీల తయారీకి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని భారీ ఎత్తున ఉత్పత్తికి విడుదల చేసే ముందు తమ సంస్థలో 50 వేల నుంచి 60 వేల వరకు బ్యాటరీలను తయారు చేయడంని నట్లు చెప్పారు.

వార్తాప్రసార యంత్రాలకు ఉపయోగించే ఈ బ్యాటరీలను ప్రస్తుతం ప్రపంచంలో రెండు మూడు ఫ్యాక్టరీలు మాత్రమే తయారు చేస్తున్నయని ఆయన తెలియ జేశారు.

అమెరికానుంచి దిగుమతి చేసుకుంటే రు 10,000 లభించే ఈ బ్యాటరీని దేశంలో రుపీ వేలకే తయారు చేసుకోవచ్చు.

గాంధీభవనం మునిసిపల్ నియోజక వర్గం

హైదరాబాదు, జూలై 13: ఏజైపేట నియోజకవర్గం నుంచి ఒకరిలో పున్న గాంధీభవన్ పురపాలక నియోజకవర్గం ప్రతినిధి శ్రీ బి. దయానంద, తన నియోజక వర్గంలో పురపాలక సంఘం ద్వారా జరిగిన కృషిని విలేకరులకు మొన్నను వివరించారు. పురపాలక సంఘాన్ని రద్దు చేసి స్పెషల్ ఆఫీసరును నియమించడాన్ని ఖండించారు.



భారతి రైల్వేలకుగాను ఎస్సెన్ జర్మనీలో నిర్మించిన 2500 హార్స్‌పవర్ డీసెల్ హైడ్రాలిక్ ఇంజనును మద్రాసు రేవులో దింపుతున్నారు.

తూర్పు పాకిస్తాన్ కాందిశీకుల సమస్య

కేంద్ర సహాయంపై సంజీవయ్య వివరణ

కలకత్తా, జూలై 13 : తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చే అల్పసంఖ్యాకవర్గాలవారికి పునరావాసం కల్పించేనిమిత్తం వివిధ రాష్ట్రాలలో కేంద్రప్రభుత్వం అభివృద్ధిపరచబడ్డ భూమిలో 75 శాతం మేరకు కేంద్రమే అభింపజేస్తుంది.

హస్నాబాద్, బసీర్‌హాట్, బాన్‌గాన్‌లలోని కాందిశీకుల శిబిరాలను చూచివచ్చిన కేంద్ర కార్మిక, పునరావాస శాఖ మంత్రి శ్రీ డి సంజీవయ్య పీ.టీ.ఐ. వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం తెలుపుతూ భూమిలేని పేదలకు స్థిరనివాసం ఏర్పాటు చేయడానికి మిగతా 25 శాతం భూమిని కూడా కేంద్రం ఆయా రాష్ట్రప్రభుత్వాలకు అభింపజేయగలదన్నారు.

పునరావాస కల్పన సమస్య బృహత్తరమైనదనీ, అది రాష్ట్రప్రభుత్వాలు అభింపజేసే భూమిపై ఆధారపడి ఉటుందనీ మంత్రి చెప్పారు. కాందిశీకులకు ప్రవేశం ఇవ్వడానికి ఇష్టపడని రాష్ట్రప్రభుత్వాలకు తమ వైఖరి మార్చుకొనవలసిందిగా కేంద్రం నచ్చచెబుతున్నదని కూడా ఆయన అన్నారు.

—:o:—

హైదరాబాద్, జూలై 13: మహబూబ్ నగర్‌జిల్లా కొల్లాపూర్ తాలూకాలో సర్వే డిమార్కేషన్ దాత్జీల వసూలును నిలుపు చేస్తూ రెవిన్యూ మంత్రి శ్రీ పీ. తిమ్మారెడ్డి ఉత్తర్వు చేశారు. శాసనసభ్యుడు శ్రీ బి. నరసింహారెడ్డి, న్యాయవాది శ్రీ కె. జంబుల్‌రెడ్డిలు ఈ విషయమై విన్నవించినట్లు తెలుస్తున్నది.

ఊర్దూ ప్రతిపత్తి

(1 వ పేజీ తరువాయి)

ప్రస్తావించారు. అందుకు అధికులు దోహదం చేశారన్నారు.

ఉర్దూను ప్రేమించేవారు దానికి పర్షియన్ ప్రాధాన్యం యివ్వడానికి ప్రయత్నించరాదని, ఆ విధంగానే హిందీ భాషాభిమానులు సంస్కృతాన్ని బొప్పించ యత్నించరాదని అన్నారు.

హిందీ— ఉర్దూ భాషలు యీ దేశంలో స్నేహభావంతో మెసలి దినాయని ఒక భాషకు శుద్ధ స్వరూపం యిచ్చే యత్నం విరమించాలన్నారు.

ప్రపంచంలో ఏ భాష పరిశుద్ధమైనది కాదు. భాషను పరిశుద్ధంచేయాలని యత్నించడం అర్థరహితమని అన్నారు. గంగా యమునా నదులు ఉపనదులనీ రు గ్రహిస్తాయని భాష స్వచ్ఛంగా ఉండదని దేశంలోని భాషలన్నింటిని జీవ భాషలుగానే నున్నాయని అన్నారు.

సైన్సు, టెక్నాలజీ, లాజిక్సు వేదాంతం లన్ని ముఖ్యమైన అంశాలకు సంబంధించిన పుస్తకాలను ఉర్దూలో అచ్చు వేయాలన్నారు ఈ విషయంలో సిద్ధమైనంత తొందరపడకూడదన్నారు.

రాష్ట్రంలో ఉర్దూకు సమాచితస్థానం కల్పిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అయిన ప్రశంసించారు.

దేశంలో ప్రస్తుతం గల మత తత్వ శక్తులను ఆయన ఖండించారు. దేశం మనగలగడానికి హిందూ ముస్లిములలో విస్తృత సౌభ్రాతృత్వం అలాంటి శక్తులకు అలాంటి భావాలను రూపుమాపివేస్తాయని. దేశంలో తగినన్ని చిక్కులు గలవన్నారు. భారతదేశం ప్రజలెన్నడూ తమలో తాము పోరాడుకోలేదని చరిత్ర చదివిన వారికి తెలుస్తుందన్నారు. హిందూ, ముస్లిం రాజులకు, లేదా హిందూ రాజులకు మధ్య జరిగిన యుద్ధాలని ప్రజల మధ్య జరిగిన పోరాటాలు కావని అన్నారు.

ప్రస్తుతం దేశంలోఅల్ప సంఖ్యాకులు అధిక సంఖ్యాకులు వేరు. హిందూ రాష్ట్రం కూడా ముస్లిం రాష్ట్రం కాదు. అన్ని మతాల వారు ప్రశాంతంగా యీ దేశంలో జీవించాలి. ఈ అంశాన్ని అందరు గుర్తుంచుకోవాలన్నారు.

ఏ మతం కూడా యితరుల పై విద్వేషాన్ని రెచ్చగొట్ట లేదు. ప్రేమ, దయా, సహనం చెప్పినట్లు బోధించింది. ఇస్లాం గొప్ప మతం. ముస్లిం ప్రవక్తలు, సూఫీలు, భక్తుల వల్ల ఉమ్మడి సంస్కృతి, ప్రజాస్వామ్యం భారత్‌లో రూపొందించబడ్డాయి.

హిందువులు, ముస్లిముల మత తత్వాలన్నవి ప్రమాదం దేశం ఎదుర్కొంటున్నదని యీ చెడును ప్రజలు తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అలీగఢ్ ట్రస్టు అధ్యక్షులు శ్రీ ఎల్. ఎస్. గుప్తా స్వాగతం చెప్పారు. ధర్మసంస్థ వారు చేసిన కార్యక్రమాలను వివరించారు. కొత్త పరిచయాలతో ఉర్దూ గ్రంథాలను ప్రచురించడం ఆర్థిక సహాయం చేయడంలో ముఖ్యోద్దేశ్యంగా పేర్కొన్నారు.

నిధి లక్ష రూపాయల మేరకు పెరిగిన తరువాత రచయితలకు సహాయం చేస్తామన్నారు. ఉర్దూ ఎదుర్కొంటున్న చిక్కుల వివరించారు.

హైదరాబాద్‌లో హిందీ, ఉర్దూ బోధన భాషలుగా కేంద్ర విశ్వవిద్యాలయం కావాలని ఆయన కోరారు.

అజబిట్టున్నిసా నెలకొల్పిన ఫతిష్ఠితులు మేనేజింగ్ ట్రస్టీ శ్రీ అబిద్ అలీఖాన్ వివరించారు. ప్రస్తుతం రు 71490 నిధిగా గలదన్నారు. ధర్మకర్తలలో ఒకరయిన డాక్టరీ రాజబహదూర్‌గౌర్ కూడా ప్రసంగించారు. డా. సయ్యద్ అబ్దుల్ హన్నాషే పండిత సమర్పణ గావించారు.

అంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘాధ్యక్షులుగా వి.బి.రాజు

హైదరాబాద్, జూలై 13: ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్‌కు అధ్యక్షులు శ్రీ వి. బి. రాజు (వం. పి.) తిరిగి ఎన్నికైనారు.

హైదరాబాద్, జూలై 13: అంతర్జాతీయ వైజ్ఞానిక సమితి సహకార సంస్థ ఛాయ్మిలను వార్షికోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. కేంద్ర మంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు అధ్యక్షత వహిస్తారు.

4272 క్వింటాల్స్ ధాన్యాల స్వాధీనం

నిఘా సూపరింటెండెంట్ గురునాథరావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 13: రాష్ట్ర పౌర సరఫరా శాఖ నిఘా విభాగం అధికారులు జూన్ నెలలో 6.13 లక్షల రూపాయల విలువైన 4272 క్వింటాల్స్ ఆహారధాన్యాలు తదితర వస్తువులను స్వాధీనపరుచుకున్నారు.

నిఘా విభాగం పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. గురునాథరావు నేడిక్కడ యీ విషయం చెబుతూ, జూన్ నెలలో అక్రమ రవాణా, బ్లాక్ మార్కెటింగ్, ఆహార కంట్రోలు ఉత్తర్వుల ఉల్లంఘనల నేరాల పై 36 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని తెలియజేశారు.

1.5 లక్షల రూపాయల విలువైన 3 వేల క్వింటాల్స్ ఆహార ధాన్యాలను అత్యవసర వస్తువుల చట్టం క్రింద ప్రభుత్వానికి జమ కట్టడం జరిగింది.

ధాన్యాల అంతర్ రాష్ట్ర అక్రమ రవాణాదారులు, ఆహార ధాన్యాలను నిల్వచేయడం సంపాదించుకున్నవారో తెలుసుకోవడానికి జరిగిన కృషిలో, అంతర్ రాష్ట్ర సరిహద్దు సమీపాన గల జిల్లాలలో 15 మంది టోకు వర్తకులు, 5 గురు బియ్యం మిల్లర్లను అరెస్టు చేయడం జరిగింది.

10 గురు అక్రమ రవాణాదారులు నలుగురు ఇతరులు కోర్టులో శిక్ష విధించడం జరిగింది. ఇద్దరు ఖయిదు చేయబడ్డారు.

పౌరుగు రాష్ట్రాలకు ఆహార ధాన్యాలను అక్రమంగా మోసుకు పోతున్న 3 లారీలు 76 బంతులను నిఘా అధికారులు అటకాయించారు.

—:o:—

ప్లాస్టిక్ సర్జన్ల ఆవశ్యకత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 13: ఆంధ్రప్రదేశ్‌లో యిటీవల సంవత్సరాలలో ప్లాస్టిక్ సర్జన్ల అవసరం హెచ్చింది. ట్రాఫిక్ ప్రమాదాలు ఫ్యాక్టరీలలో ప్రేలుడు వల్ల సంభవించే గాయాలు, అగ్ని ప్రమాదాల దుష్ఫ్రభావాలు యీ వైద్యుల అవసరతను పెంచినట్లు వైద్య వర్గాల వారు పేర్కొంటున్నారు.

కారాదం వల్ల అయే గాయాలకు ప్లాస్టిక్ చికిత్స చేస్తున్నారు. ఇది ప్రచారంలోకి వస్తున్నది.

ఉస్మానియా ఆసుపత్రిలో ప్లాస్టిక్ సర్జరీ విభాగంఉన్నది. గుంటూరు వికాశపట్నం విజయవాడ, కర్నూలు ఆసుపత్రులలో అలాంటి సౌకర్యాలు లేవు.

—:o:—

అంతర్జాతీయ విద్యాసంవత్సరం

18వ తేదీన సభలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 13: జూలై 18 నుంచి దేశవ్యాపితంగా అంతర్జాతీయ విద్యా సంవత్సర ఉత్సవం జరుగుతున్న సందర్భంలో సభలు ఏర్పాటు చేయాలని అన్ని విద్యా సంస్థలకు తగిన ఆదేశాలను డి. పీ. ఐ. శ్రీ బి. ప్రతాపరెడ్డి పంపారు. కేంద్ర విద్యాశాఖ, యువజన సర్వీసుల శాఖ వారు దీనిని నిర్వహిస్తున్నారు.

విద్యా సౌకర్యాలను పెరుగుపరచడం, విస్తరింపజేయడం, ప్రజలలో ఇందుకు సంబంధించిన జిజ్ఞాసను పెంచడం ఈ సభల లక్ష్యంగా వుంది. ఇప్పటి ప్రాథమిక విద్యా పద్ధతిని మార్చు చేయడం, పని అనుభవం సమాజ సేవ, నైతిక విద్య ప్రాధాన్యాన్ని నివరించడం సెకండరీ స్థాయిలో పునర్నిర్మాణం ప్రాధాన్యం, ఉన్నత విద్యలో జాతీయ సేవా దృష్టిని పెంపొందజేయడం నిరక్షరాస్యత నిర్మూలనకు సభలలో వివరిస్తారు.

సమాజ వికాస కార్యక్రమాల నిర్వహణ

ఉన్నతాధికార సంఘం సమీక్షకంపట్ల హర్షం

న్యూఢిల్లీ, జూలై 13: గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సమాజవికాస, పంచాయతీ రాజ్య సంస్థలు ఎంతవరకు సహాయపడేదీ నిర్ణయించేందుకు, ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని నిర్ణయించినందుకు సమాజాభివృద్ధి పంచాయితీరాజ్య వ్యవహారాల సంప్రదింపుల సంఘం సమావేశం నిన్న హర్షం వ్యక్తం చేసింది. సమాజ వికాస, పంచాయితీరాజ్య ఉద్యమాన్ని పునరుజ్జీవింపచేసేందుకు ఈ ఉన్నతాధికార సంఘం చేసే సూచనలు బాగా ఉపయోగపడగలవనే ఆశాభావాన్ని సంప్రదింపుల సంఘం వెలిబుచ్చింది.

గ్రామీణ అంగబల కార్యక్రమాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని ఈ సంఘం కోరింది.

ప్రధానమైన కార్యక్రమాలు కొనసాగించుటకు సమాజాభివృద్ధి బ్లాకులకు ప్రణాళికలో తగిన మొత్తాలను కేటాయించవలసిన ఆవశ్యకతనుకూడా సంఘం పునరుద్ఘాటించింది.

బ్లాకులలో పనిచేసే సిబ్బందికి పూర్తిగాను ప్రయోజనకరమైన పని ఉండేట్టుగా విధులను పెంచవలసిన అవసరం ఉందని కూడా సంఘం భావించింది. విలేజ్ లెవెల్ వర్కర్ల పాత్రను వ్యవసాయాభివృద్ధి కార్యక్రమం దృష్ట్యా సమీక్ష చేయాలనికూడా ఈ సలహా సంఘం సూచించింది. వి.ఎల్. డబ్ల్యు.ల జీతాల స్కేళ్లు, పని పరిస్థితులు విషయంలో తగు శ్రద్ధ వహించాలనికూడా సూచన చేశారు.

ప్రయోగాత్మక బలవర్ధక ఆహార కార్యక్రమం (ఎ.ఎన్.పి.) కృషిపట్ల సంతృప్తి వెల్లడించి, ఎ.ఎన్.పి. బ్లాకులలో కార్యక్రమం అయినసమీదటకూడా రాష్ట్ర అధ్యక్షులతో, బలవర్ధక ఆహారం గురించిన విజ్ఞాన వ్యాప్తికి కృషి కొనసాగాలని అభిప్రాయం వ్యక్తం చేయబడింది.

"అత్యంత భయానక గాథ"

వియత్నాం యుద్ధంపై ఉథాంట్ వ్యాఖ్య

వాషింగ్టన్, జూలై 13: వియత్నాం యుద్ధం అత్యంత భయానక గాథ అని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ అభివర్ణించారు.

ఉథాంట్ మొన్న వైట్ హౌస్‌లో అధ్యక్షుడు నిక్సన్‌ను కలుసుకొనడానికి ముందు కొత్త సెనెట్ కార్యాలయంలో జరిగిన ఎలుగు సమావేశంలో ప్రసంగించారు.

"ఐదు సంవత్సరాలక్రిందటి వాకు మానవ జీవితం చాలా పవిత్రమైనది. అమెరికన్ పౌరులకాని వియత్నాం పౌరులు కాని నా సోదరులేనన్నారు. అమెరికన్ పౌరులకి, కంబోడియా పౌరులకి వియత్నాం పౌరులకి చైనీయులకి, యూదులకి అరబ్‌లకు మధ్య ఎలాంటి తేడా నాకు కనిపించదు అని ఆయన అన్నారు.

ఇండోచైనా యుద్ధం బ్రహ్మాండమైన భయానకగాథ. మానవ చరిత్రలోని భయానకగాథలన్నింటికంటే వెయ్యి రెట్లు అధికమైనది. అందుకే యుద్ధం లాగిపోవాలని గతఆరేండ్లుగా నేను చెబుతూనే వస్తున్నాను అని ఉథాంట్ అన్నారు.

మధ్య ప్రాచ్య సమస్యను గురించి ఉథాంట్ ప్రస్తావిస్తూ కొత్తగా రాజీ కృషి జరిపేందుకు ప్రస్తుతం ఎలాంటి ప్రతిపాదిక లేదన్నారు.

సమితి ప్రత్యేక దూత గున్నార్ జారింగ్ ఇజ్రేల్, అరబ్ రాజ్యాల మధ్య పరిష్కార న్వేషణ కృషిని మళ్లీ కొనసాగించేట్లు చేయడానికి వీలు కనిపించే మార్గం పై త్వరలో ఒక ఒప్పందానికిరావడానికి అగ్ర రాజ్యాలు కృషి చేయాలని ఆయన అన్నారు

ప్రస్తుతానికి జారింగ్ తన కృషినికొనసాగించడానికి తగిన ప్రాతిపదిక లేదని అంతా అంగీకరిస్తారని ఆయన చెప్పారు.

—:o:—

కిరిరామ్ పట్టణం

వియత్నాంగ్‌ల వశం

400 మంది కంబోడియా సైనికులకు అపాయ స్థితి

నాంఫెన్, జూలై 13: నాంఫెన్‌కు 90 కిలోమీటర్ల దూరంలోగల కిరిరామ్ పట్టణం పై కొండ కొనసాగుతున్న కొంత మంది కంబోడియా సైనికులు వియత్నాంగ్ దళంతో తెగించి పోరాడుతున్నారని కంబోడియా సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

సోమవారు వెయ్యిమంది ఉత్తర వియత్నామీ, వియత్నాంగ్ సైనికులు ఈ పట్టణంపై మొన్న దాడి చేసి ఆక్రమించుకున్నారు. పోరాటంలో ఏడుగురు పౌరులు కంబోడియా సైనికులు మరణించినట్లు పెట్టుకు పోయింది.

కొండ కొనపై గల 400 మంది తమ సైనికులకు సహాయంగా అదనపు దళాలను పంపడానికి కంబోడియా సైన్యాధికారులు ప్రయత్నిస్తున్నారు. మొదటి సారిగా 15 హెలికాప్టర్లను పంపారు.

పీలాంగ్, జూలై 13: ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి శ్రీ బి. పి. హాలిపో ఆరోగ్యం మెరుగవుతున్నదని తెలుస్తున్నది. ఆయన గతరాత్రి ప్రశాంతంగా నిద్రపోయారని, ఆయనకు చికిత్స చేస్తున్న వైద్యుల బృందం నేటి ఉదయం ప్రకటించింది.

వినోదాలకు కోడి మాంసం ఎగుమతి

శీతలీకరణ చేసిన చేపల రవాణా : రాష్ట్ర లఘు పరిశ్రమల సంస్థ నివేదిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 13: ప్రయోగాత్మకంగా రు. 20 లక్షల పెట్టుబడితో చేపల, రొయ్యల, మాంసం ఒరుగు చేసే ఫ్యాక్టరీని నెలకొల్పడానికి లఘు పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఒక నివేదిక తయారుచేస్తున్నది.

ఎండబెట్టిన ఈ పదార్థానికి అగ్ర స్థానాలలో మంచి గిరాకీ ఉంటుంది. సైనికులకు ఉపయోగం కోసం ఈ గిరాకీ ఉంటుంది. సౌదీ అరేబియా, ఏడెన్, కువైట్ వంటి ప్రాంతాలలో కూడా గిరాకీ ఎక్కువగా ఉంటుంది. అక్కడ కోళ్లు చాలా తక్కువ అని సంస్థ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

అవసరమైన పదార్థాలలో కోడి మాంసాన్ని, లేదా మాంసాన్ని వండుతారు. దానిని ఆరవిచ్చిన తడుపరి టిన్నులలో భద్రపరుస్తారు. వినియోగదారులు ఆ పదార్థాలను మామూలు స్థితికి లేదా కొంత నీరు కలిపి ఉడకబెట్టవలసి ఉంటుంది.

కోడి మాంసాన్ని గడ్డ కట్టించి సౌదీ అరేబియాకు, పశ్చిమ యాసియాదేశాలకు ఎగుమతి చేస్తారు. ఈ వ్యవహారంలో ఆసక్తిగల ప్రయివేట్ పార్టీ ఒకరు కావలసి ఉన్నదని సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు. ఈ పదార్థాలను ఎగుమతి చేసే దేశాలలో

ఏజెంట్లు కావలెను

EARN Rs.650 PER MONTH

జపాను అల్లు పేరలు, పెర్మిట్ మాటలుల్లు, రెడిమేడ్ దుస్తులు, సైకిల్ పార్టు, టైలు, ప్లాస్టిక్ షీట్ పేరలు ఎగ్జిక్రాంకు అర్డర్లు బుక్ చేసి, వెంటనే రు 650—జీతం మంచి కమిషన్ గ్రహించి అర్థించండి. పరిచయ పత్రికలు, పూర్తి వివరాలు కావలసినవారు పంపబడును.

CALCUTTA AGENCIES
CHITLA GATE CHAWRI BAZAR DELHI-6

MOTOR ENGINEERING DIPLOMA COURSE

పై విషయంలోనికోర్సులలో చేరుటకు దరఖాస్తులు కోరుచున్నవి

1. Automobile Engineering Diploma Course (D. A. E.)
2. Auto Engineering Diploma Course A. M. I.M. I. (London)

విద్యార్థులు: 11వ స్టాండర్డ్/ఎస్ఎస్ఎల్సీ ఉత్తీర్ణత (తప్పనిసరాగా దరఖాస్తు చేయవచ్చును) పియుసి అభ్యర్థులకుకూడా అనుమతులివ్వనైనది. వర్క్‌షాపు మరియు హాస్టల్ గలవు. ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారమునకై రు. 1/- ఎం.ఒ. చేయండి.

Principal, Madras College of Engineering,
8, Ormes Road, Kilpauk, Madras-10.
C. G. Bindumadhava Rao,
B.Sc. B.E. A.M.I.E.(India) Principal.

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టుకార్పొరేషన్

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన అయిటములు సప్లయి చేయుటకై సీల్డు టెండర్లు, అసిస్టెంటు పర్చేస్ ఆఫీసర్, (జనరల్) ఏ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్—20 వారి ఆయా అయిటములకు యెదురుగా తెలుపబడిన తేదీల ప్రకారం అందచేయవలెను.

వరుస నెం.	వివరములు	యూనిట్	మొత్తము పరిమాణం	ముగింపు తేది
1.	50% సీసము 50% తగరము గల సోల్డర్ కడ్డీలు	కి. గ్రా.	3200 కి. గ్రా.	11-8-70
2.	గ్రేడ్ 1-84 స్పెసిఫిక్ గ్రావిటీ సల్ఫ్యూరిక్ ఆసిడ్ బ్యాటరీ.	కి. గ్రా.	17,800 కి. గ్రా.	12-8-70
3.	ప్రింటింగ్ ప్రెస్‌నకు కావలసిన పేపరు మరియు యితరసామగ్రి	(ఇవ్వబడు పట్టీ ప్రకారం)		13-8-70

పూర్తి వివరములుగల ఖాళీ టెండరు ఫారములు అసిస్టెంట్ పర్చేస్ ఆఫీసర్ (జనరల్) వారిచుండి ఒక్కొక్క అయిటమునకు విడివిడి రొకము లేక మనియార్డరుమూలంగా రు. 5/- (అయిదు రూపాయలుమాత్రం) చెల్లించి పొందవచ్చును. టెండరర్లు ఒక్కొక్క టెండరుకు ఎర్నెస్టు డిపాజిటు రు. 1000/- డిపాజిటు చేయవలెను. ఈ డబ్బు తిరుగు జమ యివ్వబడును. దీనిని రొకముగా లేక డిమాండ్ డ్రాఫ్ట్ మూలంగా పిఏ అకౌంట్సు ఆఫీసర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్, వారికి

గతిత్రుల పంచాంగం

శ్రీ సాధారణనామ సం. ఆషాఢ శు దశమి 1970 సం. జులై 14 మంగళవారం మంగ దశమి వ. 1.47, విశాఖ: రా. 11.15, శేష వర్జ్యం: ఉ. 6.27 వరకు. వర్జ్యం: రా. 3.07 మొదలు 4.40 వరకు 1970 సం. జులై 15 బుధవారం బుధ: ఏకాదశి: వ. 12.25, అనురాధ: రా. 10.28, వర్జ్యం: రా. 3.42 మొదలు 5.12 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
కరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
మహాభారతము

శ్రీ సాధారణనామ సం. ఆషాఢ శు. దశమి
మంగళ వారం

ఆంధ్రప్రదేశ్ లో నక్సలైట్లు

ఆంధ్రప్రదేశ్ లో నక్సలైట్ల ఉద్యమం దాదాపు నశించినట్లే నని ఇటీవల రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ వెంగళరావుగారు హైదరాబాద్ లో ప్రకటించారు. ఈ ఉద్యమం తాలూకు అగ్రనాయకులు ఇద్దరు. శ్రీ వెంపటపు సత్యనారాయణ, శ్రీ ఆదిభట్ల కైలాసంలు పోలీసులతో పోరులో మరణించంతో ఆ ఉద్యమం పని, మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు దాదాపు అయిపోయిందనే పరిశీలకులు కూడా భావిస్తున్నారు. ఇందుకు తగినట్లుగానే, రాష్ట్రంలో ఇంకా [illegible] రెండు ముఠాల నక్సలైట్లు కూడా తాము లొంగిపోతామని పోలీసులకు కబురు [illegible] వార్తలు వస్తున్నాయి. ఈ పని కూడా పూర్తి అయితే అప్పుడు ఈ విపరీత ఉద్యమం యొక్క లక్షణం నిజంగా సమసిపోయినట్లే భావించ వచ్చు.

రాష్ట్ర ఆంతరంగిక శాఖా మంత్రిగా పదవిని స్వీకరించిన దగ్గర నుంచి శ్రీ వెంగళరావు గారు రాష్ట్రంలో ఈ నక్సలైట్ల ఉద్యమం బెడదను నివారించడానికి తీవ్రమైన కృషి చేశారు. ఎక్కడ నక్సలైట్లు దెబ్బ తీస్తేలక్కడికి వెళ్ళి జనానికి ధైర్య సాహసాలను నూరిపోయడము, ప్రభుత్వం ఈ నక్సలైట్లపై సడుపుతున్న చర్యలను వివరించడము మొదలైన పద్ధతుల ద్వారా రాష్ట్రంలో జనభావం ఈ నక్సలైట్ల అకృత్యాలకు పెంబేలు పడిపోకుండా చేశారు. అనగా నక్సలైట్లు తమ కృత్యాల వలన జన సముదాయంలో ఏరకమైన సాధ్వస ప్రవృత్తిని ప్రకోపించేసి, తమ కార్యకలాపాలకు అనుకూలమైన పరిస్థితిని కల్పించుకుందామనుకొన్నారో ఆ పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడి కుండా చేశారు.

శ్రీకాకుళం ఏజన్సీ ప్రాంతాలలో తమ చర్యలు సడివడం కష్టం అయిపోయిన పరిస్థితి ఏర్పడినప్పుడు, నక్సలైట్లు ఎత్తిన ఎత్తు ఆ దిశ్యలను విస్తృతపరచి రాష్ట్రంలో బహు ప్రాంతాలలో దెబ్బతీయడం అన్నదిగా రాష్ట్రంలో వారు జరిపిన పనులను బట్టి తెలిసిపోతున్నది. అనగా రాష్ట్రంలో ఒక విధమైనభయోత్పాతాన్ని జనంలో సృష్టించాలని వారు ఎత్తు వేశారని అర్థం. ఆ ఎత్తును శ్రీ వెంగళరావు తిప్పి వ్యాటుల ద్వారా పోలీసు బలాన్ని ఆ ఎత్తుకు తగినట్లు వినియోగించడం ద్వారా, జనభావాన్ని కట్టి, నక్సలైట్ల ఆ ఎత్తును దెబ్బ తీశారు. ఇట్లా నక్సలైట్ల దౌర్జన్యపు దుర్వాల ఎత్తులు, తద్భిన్నమైన భయోత్పాతపు ఎత్తులు ఈ రెండూ కూడా దెబ్బతిని పోయి, ఆ విద్యమం దాదాపుగా అప్పుడే దెబ్బతిని పోయింది ఇప్పుడు శ్రీ వెంపటపు సత్యనారాయణ, శ్రీ ఆదిభట్ల కైలాసముల మరణంతో వారి విద్యమం దాదాపు నశించి పోయింది.

అయితే ఈ నక్సలైట్ల ఉద్యమాన్ని గురించి ప్రభుత్వం ఇప్పుడు కూడా ఏ మాత్రము ఏమర ఉండేందుకు వీలు లేదు. దేశంలో ఇతరత్రా ఈ ఉద్యమం సాగుతూ ఉంది. అదీగాక తీవ్ర అభూతం తగిలినప్పుడు వెనుక్కు తగ్గడం అన్నది మావో నెయిజం సూత్రాలలో ఒకటి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో నక్సలైట్లు గట్టి దెబ్బ తిన్నారు గనుక ఆ పద్ధతిని, ఆ ఎత్తుగడను అవలంబిస్తున్నారేమో కూడా ఆలోచించుకోవలసి ఉంది. అంతేగాక రాజకీయంగా ఈ నక్సలైట్ కృత్యాలపు లక్షణాలను ప్రజలలో వివరించి ప్రచారం చేయవలసిన అవసరం కూడా ఉంది ఏ విధంగా ఈ నక్సలైట్లు అసంబద్ధ జనసముదాయాన్ని తమ వక్రత లక్ష్యాల కోసం వినియోగం చేసుకొన్నదీ ప్రజలకు చెప్పాలి. శ్రీకాకుళం ఏజన్సీ ప్రాంతాలలో నేటు, ఇంకా ఇతరత్రా నేమి ఈ అకృత్యాలవల్ల వారు సాధించింది ఏమీ లేదు. ఒక విధమైన అరాచకాన్ని సృష్టించడం వారి ప్రథమ లక్ష్యంగా కనిపిస్తుంది.

దేశంలో ఏవో పనులు జరుగ లేదుగనుక, ఈ నక్సలైట్ల ఉద్యమం బయలుదేరిందని వాదించే రాజకీయ పక్షాలు కనిపిస్తున్నారు. ఇంతకంటే అవవాదం ఇంకొకటి కనిపించదు. అవకాశవాది రాజకీయాలు ఎటువంటి విపరీత ధోరణులను సృష్టిస్తాయో చెప్పడానికి ఇంతకంటే వేరే ఉదాహరణం లేదు. రాష్ట్రంలో ఈ రకమైన వాదాలను కూడా ప్రజాస్వామ్య వాదులు పూర్వ పక్షం చేయవలసి ఉంటుంది.

పెట్రోలు బంకులలో పనివారికి సౌకర్యం

నీస వేతనాలు వర్తింపచేసే యోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 13: పెట్రోలు బంకులలో పనిచేసే కుర్రవాళ్లకు నెలకు రు. 25 లు ఇస్తున్నట్టు పట్టణ ప్రాంతాలలో జరిపిన కార్మిక పరిశీలనలో తేలింది. వారు ఉదయం ఏడుగంటలనుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు పనిచేయవలసి ఉంది.

ఇంతవరకు వర్తించని కార్మికులకు కనీస వేతనాల చట్టం వర్తింపజేసే విషయంలో కార్మికమంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి ఆసక్తితో ఉన్నారని తెలుస్తున్నది.

పెట్రోలు సంపులు వద్ద పనిచేసేవారే కాక, భవనాల నిర్మాణంలోను, మరమ్మతులు మొదలయిన కార్యక్రమాలలోను పనిచేసేవారు అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికి న్యాయమైన వేతనం ముట్టవలసి ఉందని కార్మిక శాఖ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

ట్రాక్టర్లను నడిపేవారు అనేక ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. అలాగే తెగుళ్ల నివారణ మందులు చల్లేవారి స్థితికూడా ఉంది.

కేరళ మార్క్సిస్ కమ్యూనిస్టుపార్టీ సమావేశం

కొచ్చిన్, జులై 13: కేరళ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సంఘం సమావేశం ఈ నెల 16 నుంచి మూడు రోజులపాటు ఇక్కడ జరుగుతుంది. మధ్యంతర ఎన్నికలలో పార్టీ అనుసరించవలసిన విధానాన్ని గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.

కౌలుదారీచట్టం సవరణ: దేవదాయధర్మదాయసంస్థలు

ప్రాచీన కాలమునుండియు సాధారణరాజ్య పరిపాలన మాత్రములు దేవాదాయ, ధర్మాదాయ సంస్థలకు వర్తించేవి కావు. నాటి మీరాలా సంస్థల వ్యవహారములలో జోక్యము కలిగించుకొనుటకు, నాటి లక్ష్యసిద్ధికి కృషిచేసిన వారు. ఇరువురోచర్చన దానములను పరిపాలించి, ఆ దాన లక్ష్యసిద్ధికి కృషిసల్పుట వారి పరమ ధర్మముగ భావించిరి వారు.

కాలక్రమమున హిందూమత ధర్మములకు భంగకరములగు చట్టము లనేకములు చేయబడినవి. ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతము) 1956సం. కవుందారీ చట్టమందులో నొకటి. దానికి వ్రతిపాదించనున్న సవరణము ఆంధ్రప్రాంతమునందలి దేవాదాయ, ధర్మాదాయ సంస్థల కొక తీవ్రమగు ఆఘాతము.

2. లౌకిక రాజ్యమగు భారతదేశ రాజ్యమున మతస్వాతంత్ర్యము గుర్తింపబడినది. దేవాదాయ, ధర్మాదాయ సంస్థల వ్యవహారము లలో పరిపాలనా యంత్రాంగము జోక్యము కల్గించుకొనకుండ నున్నప్పుడే మత స్వాతంత్ర్యము, లౌకికరాజ్య భావన పరిరక్షింపబడును.

3. మద్రాసు రాష్ట్రమునందువలెగాక ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతము) నందలి దేవాదాయ, ధర్మాదాయ సంస్థల పరిరక్షణ, నిర్వహణము ముఖ్యముగ వాటికి దానమనుగ నొసగబడిన భూములపై వచ్చు ఆదాయము మీదనే ఆధారపడి యున్నది. దేవాలయ భూములు గ్రామము రైతులకు కవుందారీకియబడునున్నవి. కవుందారీ చట్టమునకు దాన తక్కువ ఆదాయము వచ్చుచున్నది. దేవాలయములు, వాటి భూములను స్వయముగా సేద్యము చేయుచు కొనుటకు వీలుపడదు. సామాన్యముగ ఆంధ్రప్రాంతమునందలి దేవాదాయ, ధర్మాదాయ సంస్థలన్నియు దానధర్మములనుగన్న భూములపై వచ్చు ఆదాయము మీదనేపూర్తిగా ఆధారపడియున్నవి. కాబట్టి యీ భూములన్నియు కవుందారీనోచ్చట్టము లగ్గించినను, లేదా భూమి రాజ్యవిధానమునకు భంగకరమగుట తట్టుచుటి, ఈ సంస్థల స్థితిగతులు పరిరక్షణ సాధ్యమగును కాగలదు. జమీందారీ వ్యవస్థ రద్దు రెదుపరి యీ సంస్థలు తమ భూములపై నధికముగ నాధారపడి వలసిన స్థితి నిర్వచిస్తిది. 1948 సం. లో జమీందారీ వ్యవస్థను రద్దుపరచి రైతువారీ పద్ధతిగ వారిచ్చిన చట్టము వలన జమీందారులు నిర్వర్తించిన బాధ్యతలు అనేకములున్నవి. దానికి వ్రతిపాదించనున్న సవరణము ఆంధ్రప్రాంతమునందలి దేవాదాయ, ధర్మాదాయ సంస్థల కొక తీవ్రమగు ఆఘాతము.

2. లౌకిక రాజ్యమగు భారతదేశ రాజ్యమున మతస్వాతంత్ర్యము గుర్తింపబడినది. దేవాదాయ, ధర్మాదాయ సంస్థల వ్యవహారము లలో పరిపాలనా యంత్రాంగము జోక్యము కల్గించుకొనకుండ నున్నప్పుడే మత స్వాతంత్ర్యము, లౌకికరాజ్య భావన పరిరక్షింపబడును.

3. మద్రాసు రాష్ట్రమునందువలెగాక ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతము) నందలి దేవాదాయ, ధర్మాదాయ సంస్థల పరిరక్షణ, నిర్వహణము ముఖ్యముగ వాటికి దానమనుగ నొసగబడిన భూములపై వచ్చు ఆదాయము మీదనే ఆధారపడి యున్నది. దేవాలయ భూములు గ్రామము రైతులకు కవుందారీకియబడునున్నవి. కవుందారీ చట్టమునకన. దాన తక్కువ ఆదాయము వచ్చుచున్నది. దేవాలయములు, వాటి భూములను స్వయముగా సేద్యము చేయుచు కొనుటకు వీలుపడదు. సామాన్యముగ ఆంధ్రప్రాంతమునందలి దేవాదాయ, ధర్మాదాయ సంస్థలన్నియు దానధర్మములనుగన్న భూములపై వచ్చు ఆదాయము మీదనేపూర్తిగా ఆధారపడియున్నవి. కాబట్టి యీ భూములన్నియు కవుందారీనోచ్చట్టము లగ్గించినను, లేదా భూమి రాజ్యవిధానమునకు భంగకరమగుట తట్టుచుటి, ఈ సంస్థల స్థితిగతులు పరిరక్షణ సాధ్యమగును కాగలదు. జమీందారీ వ్యవస్థ రద్దు రెదుపరి యీ సంస్థలు తమ భూములపై నధికముగ నాధారపడి యున్నవి. కాబట్టి వాటి కవులునింకను అగ్గిచేసినచో, ఆ ఆదాయముల నష్టించిన మూసివేయవలసి వచ్చునట అతిశయోక్తికాదు.

దేవాలయములు సక్రమముగా నిర్వహింపబడవలెనన్న, వాటి ఆస్తులు సంతృప్తికరముగ సాధింపవలెనన్న, సిందూమతమును పరిరక్షించి పెంపొందింపజేయుటకు అంధ్రప్రదేశ్ కవుందారీచట్టము దేవాదాయ, ధర్మాదాయ సంస్థలకు వర్తించకూడదు.

దేవాదాయ, ధర్మాదాయ సంస్థలకు చెందిన ఇండ్లు, కట్టడాలు ఆంధ్రప్రదేశ్ కనీస రెంట్ కంట్రోలు చట్టమును వర్తించకుండ మినహాయించబడినవి.

ఆంధ్రప్రాంతమునో చాల ధర్మసంస్థలకు భక్తులు, దానశీలురు [illegible] ధర్మములకొరకు, తదితర కార్యనిర్వహణమునకు, భూమినిచ్చి కల్పించియున్నారు. భూమిని మూలమున ఆ యా సంస్థలకు వచ్చు ఆదాయము, ఆ యా సంస్థలుచేయు దానధర్మములకు, తదితర కార్యక్రమములకు సరిపోవునని అంచనా వేయబడినది. కావున ఆదాయములో నే కొద్ది తగ్గినను నిర్దేశించబడిన విధులను నిర్వర్తించుట కష్టము. ఆ సంస్థ స్థాపించుటలో కల ఉద్దేశము నెరవేరకుండగనే పోగలదు. ఆ కారణముగ సంస్థలకు బాధ్యతలను నిర్వహించుట కష్టమగు నెరవేర్చలేవు. అటిగోనమలు నెరవేరిపోవును.

మన రాజ్యాంగములో వ్రతిపౌరునకు మత స్వాతంత్ర్యము కలదు. మన రాజ్యాంగము ననుసరించి ఏ ప్రత్యేకమగు ధర్మసంస్థను లేదా యీ యొక్కటి మత స్వాతంత్ర్యమునకు భంగకరమగు చట్టము అమలులోనికి రానేరదను విషయము విదితమే. కవుందారీచట్టము గాని, భూసంస్కరణములగాని, భూములకు సంబంధించిన మరి యీ యితర చట్టములు గాని రైతులకు మాత్రమే వర్తించవలెను. దేవాదాయ, ధర్మాదాయ సంస్థలకు వర్తించరాదు. విరాళముగ నిచ్చిన నిధి దాతలు ఉద్దేశించిన రీతిని ఉపయోగపడుట కాబట్టి కవుందారీ చట్టము ననుసరించి యీ సంస్థలు నిర్వహింపబడవలెనన్న భక్తులు, దాతలు ధర్మసంస్థలకు తమ సంకల్పించిన దానముల నిచ్చుటకు ముందుకురారు.

మద్రాసు ఎస్టేట్ల రద్దు, రైత్వారీలుగా మార్చి 1948చట్టము 38వ సెక్షన్ క్రింద సంవత్సరాంతమున ఏ సంస్థకైనను అదాయము తగ్గిన ఆ నష్టమును భర్తీ చేయుటకు చట్ట రీత్యా కొన్ని సౌకర్యములు నాటి ప్రభుత్వము మంజూరు చేసియున్నది. దీనిని బట్టి మత సంబంధములగు సంస్థల పాలనా నిర్వహణములో అప్పటి ప్రభుత్వము చూపిన శ్రద్ధాసక్తులు వెల్లడియగుచున్నవి. తగ్గిన ఆదాయమును మినహాయింపుల వలన భర్తీ చేయు విషయము సవరణ నిమిత్తము ప్రతిపాదన పంపినప్పటికి కవుందారీ చట్టములో గాని, ఆ చట్టమును సవరించు బిల్లులోగాని యిట్టి వసతి కల్పింపబడలేదు. ఆంధ్రప్రదేశ్ కవుందారీ చట్టముక్రింద కవుందారి విషయము టాక్సీల్దారుకుటుంబిసినిర్ణయించవలెనని నిర్ణయించిన సంవత్సరములోనే భూస్వామికి కవుందారు కట్టుబడి మొత్తమును చెల్లింపవలయును. దేవదాయ, ధర్మాదాయ సంస్థల విషయములో ఇంకొక విధముగా చేసిన సరిపోగలదని తలంచినది.

74 (ఎ) ప్రకారము స్థిరస్థి విషయంలో వెంతకట్టుబడి కవుందారు భూస్వామికి ఈయ వలెనో నిర్ణయించుటకు ఒక సంఘమును ఏ యియమము తగ్గిన ఆ నష్టమును భర్తీ చేయుటకు చట్ట రీత్యా కొన్ని సౌకర్యములు నాటి ప్రభుత్వము మంజూరు చేసియున్నది. దీనిని బట్టి మత సంబంధములగు సంస్థల పాలనా నిర్వహణములో అప్పటి ప్రభుత్వము చూపిన శ్రద్ధాసక్తులు వెల్లడియగుచున్నవి. తగ్గిన ఆదాయమును మినహాయింపుల వలన భర్తీ చేయు విషయము సవరణ నిమిత్తము ప్రతిపాదన పంపినప్పటికి కవుందారీ చట్టములో గాని, ఆ చట్టమును సవరించు బిల్లులోగాని యిట్టి వసతి కల్పింపబడలేదు. ఆంధ్రప్రదేశ్ కవుందారీ చట్టముక్రింద కవుందారి విషయము టాక్సీల్దారుకుటుంబిసినిర్ణయించవలెనని నిర్ణయించిన సంవత్సరములోనే భూస్వామికి కవుందారు కట్టుబడి మొత్తమును చెల్లింపవలయును. దేవదాయ, ధర్మాదాయ సంస్థల విషయములో ఇంకొక విధముగా చేసిన సరిపోగలదని తలంచినది.

74 (ఎ) ప్రకారము స్థిరస్థి విషయంలో వెంతకట్టుబడి కవుందారు భూస్వామికి ఈయ వలెనో నిర్ణయించుటకు ఒక సంఘమును ఏ యియమము తగ్గిన ఆ నష్టమును భర్తీ చేయుటకు చట్ట రీత్యా కొన్ని సౌకర్యములు నాటి ప్రభుత్వము మంజూరు చేసియున్నది. దీనిని బట్టి మత సంబంధములగు సంస్థల పాలనా నిర్వహణములో అప్పటి ప్రభుత్వము చూపిన శ్రద్ధాసక్తులు వెల్లడియగుచున్నవి. తగ్గిన ఆదాయమును మినహాయింపుల వలన భర్తీ చేయు విషయము సవరణ నిమిత్తము ప్రతిపాదన పంపినప్పటికి కవుందారీ చట్టములో గాని, ఆ చట్టమును సవరించు బిల్లులోగాని యిట్టి వసతి కల్పింపబడలేదు. ఆంధ్రప్రదేశ్ కవుందారీ చట్టముక్రింద కవుందారి విషయము టాక్సీల్దారుకుటుంబిసినిర్ణయించవలెనని నిర్ణయించిన సంవత్సరములోనే భూస్వామికి కవుందారు కట్టుబడి మొత్తమును చెల్లింపవలయును. దేవదాయ, ధర్మాదాయ సంస్థల విషయములో ఇంకొక విధముగా చేసిన సరిపోగలదని తలంచినది.

కవుందారీ చట్టము నిర్వర్తించుటలో ఈ సంస్థలకు ఏ విధమైన సౌకర్యము ఈయబడలేదు. ఉదాహరణమునకు: 1. ఈ సంస్థల దర్శించు యాత్రికుల, భక్తుల, తదితరుల ఆరోగ్యమును, రక్షణమును, ఇతర సౌకర్యములను కల్గించుటకు తగు ఏర్పాట్లుచేయుట.

2. ఈ సంస్థల జీర్ణోద్ధరణ, పునరుద్ధరణ, నిర్మాణాది కార్యములను నిర్వహించుట. ఆ సంస్థలకు సంబంధించిన వస్తువులను సంరక్షించుటకు, అచట జరుగు సేవలకగు ఖర్చు భరించుటకు ఆ చట్టమునందలి నిబంధనలలో తగుసవర్పాట్లు కలవు.

ఈ దేవాదాయ, ధర్మాదాయ సంస్థలు నిర్వర్తించవలసిన బాధ్యతలు అనేకములున్నవి. భూములపై పెద్ద మొత్తములో ఆదాయము రాకున్న ఈ సంస్థలు ఆ బాధ్యతలను నిర్వహించజాలవు.

ఆదాయము తగ్గి దరలు పెరుగుటవలన చాల దేవాలయములు స్వయం పోషకములుగా లేవు. ఇంకొకరినుండి తీసికొనవలసిన స్థితి యేర్పడుచున్నది. చాల దేవాలయములు పేద్దిమ్మత్తులకు, పునరుద్ధరణములకు నిధులను కేటాయించలేకుండ నున్నవి. కాబట్టి వాటి కవులునింకను అగ్గిచేసినచో, ఆలయముల నష్టించిన మూసివేయవలసి వచ్చునట అతిశయోక్తికాదు.

దేవాలయములు సక్రమముగా నిర్వహింపబడవలెనన్న, వాటి ఆస్తులు సంతృప్తికరముగ సాధింపవలెనన్న, సిందూమతమును పరిరక్షించి పెంపొందింపజేయుటకు ఆంధ్రప్రదేశ్ కవుందారీచట్టము దేవాదాయ, ధర్మాదాయ సంస్థలకు వర్తించకూడదు.

దేవాదాయ, ధర్మాదాయ సంస్థలకు చెందిన ఇండ్లు, కట్టడాలు ఆంధ్రప్రదేశ్ కనీస రెంట్ కంట్రోలు చట్టమును వర్తించకుండ మినహాయించబడినవి.

ఆంధ్రప్రాంతమునో చాల ధర్మసంస్థలకు భక్తులు, దానశీలురు [illegible] ధర్మములకొరకు, తదితర కార్యనిర్వహణమునకు, భూమినిచ్చి కల్పించియున్నారు. భూమిని మూలమున ఆ యా సంస్థలకు వచ్చు ఆదాయము, ఆ యా సంస్థలుచేయు దానధర్మములకు, తదితర కార్యక్రమములకు సరిపోవునని అంచనా వేయబడినది. కావున ఆదాయములో నే కొద్ది తగ్గినను నిర్దేశించబడిన విధులను నిర్వర్తించుట కష్టము. ఆ సంస్థ స్థాపించుటలో కల ఉద్దేశము నెరవేరకుండగనే పోగలదు. ఆ కారణముగ సంస్థలకు బాధ్యతలను నిర్వహించుట కష్టమగు నెరవేర్చలేవు. అటిగోనమలు నెరవేరిపోవును.

మన రాజ్యాంగములో వ్రతిపౌరునకు మత స్వాతంత్ర్యము కలదు. మన రాజ్యాంగము ననుసరించి ఏ ప్రత్యేకమగు ధర్మసంస్థను లేదా యీ యొక్కటి మత స్వాతంత్ర్యమునకు భంగకరమగు చట్టము అమలులోనికి రానేరదను విషయము విదితమే. కవుందారీచట్టము గాని, భూసంస్కరణములగాని, భూములకు సంబంధించిన మరి యీ యితర చట్టములు గాని రైతులకు మాత్రమే వర్తించవలెను. దేవదాయ, ధర్మాదాయ సంస్థలకు వర్తించరాదు. విరాళముగ నిచ్చిన నిధి దాతలు ఉద్దేశించిన రీతిని ఉపయోగపడుట కాబట్టి కవుందారీ చట్టము ననుసరించి యీ సంస్థలు నిర్వహింపబడవలెనన్న భక్తులు, దాతలు ధర్మసంస్థలకు తమ సంకల్పించిన దానముల నిచ్చుటకు ముందుకురారు.

మద్రాసు ఎస్టేట్ల రద్దు, రైత్వారీలుగా మార్చి 1948చట్టము 38వ సెక్షన్ క్రింద సంవత్సరాంతమున ఏ సంస్థకైనను అదాయము తగ్గిన ఆ నష్టమును భర్తీ చేయుటకు చట్ట రీత్యా కొన్ని సౌకర్యములు నాటి ప్రభుత్వము మంజూరు చేసియున్నది. దీనిని బట్టి మత సంబంధములగు సంస్థల పాలనా నిర్వహణములో అప్పటి ప్రభుత్వము చూపిన శ్రద్ధాసక్తులు వెల్లడియగుచున్నవి. తగ్గిన ఆదాయమును మినహాయింపుల వలన భర్తీ చేయు విషయము సవరణ నిమిత్తము ప్రతిపాదన పంపినప్పటికి కవుందారీ చట్టములో గాని, ఆ చట్టమును సవరించు బిల్లులోగాని యిట్టి వసతి కల్పింపబడలేదు. ఆంధ్రప్రదేశ్ కవుందారీ చట్టముక్రింద కవుందారి విషయము టాక్సీల్దారుకుటుంబిసినిర్ణయించవలెనని నిర్ణయించిన సంవత్సరములోనే భూస్వామికి కవుందారు కట్టుబడి మొత్తమును చెల్లింపవలయును. దేవదాయ, ధర్మాదాయ సంస్థల విషయములో ఇంకొక విధముగా చేసిన సరిపోగలదని తలంచినది.

(ప్రస్తుత పరిస్థితులలో ప్రజల సౌకర్యార్థము, వారికి న్యాయము చేకూర్చుటకు దేవాదాయ, ధర్మాదాయ సంస్థలను ప్రస్తుతము ప్రతిపాదించబడ్డ కవుందారీ చట్టం సవరణబిల్లునుండి మినహాయించడం అత్యవసరం.

(ప్రస్తుత గోదావరిజిల్లా దేవాదాయ సంస్థల ప్రతినిధుల నివేదికనుంచి)

జకర్తా మహాసభ ఉపసంఘం కృషి

విఫలం కాలేదని జపాన్ ప్రతినిధి ప్రకటన

టోక్యో, జులై 13: కంబోడియాలో పోరాట విరమణకై ప్రయత్నిస్తూ వివిధ దేశాల రాజధానులలో జరిగిన సభ ఉపసంఘం జరిపిన చర్చలు విఫలమైనట్లుగా భావించరాదని జపాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

జపాన్ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ సిన్నాకురోజన్ న్యూయార్క్ నుంచి ఇక్కడకు తిరిగిరాగానే పత్రికలవారితో మాట్లాడుతూ ఉపసంఘం కృషి ఎట్టి ఫలితాలను సాధించ లేదన్న భావం పొసాపాటిది అన్నారు.

ఢిల్లీ నుంచి ఏడు దేశాల రాజధానులలో పర్యటించి వీరు చర్చలు జరిపారు. జకర్తా మహాసభపై భారత్ అభిప్రాయాలను శ్రీ హోజన్ ప్రధాని ఇనికుసుటోకు వివరించారు. జకర్తా సభకు భారత్ హోజరు కాకపోవడం విచారకర విషయమని భారత్ వచ్చిన్నట్లయితే ఫలితాలు ఆశావహంగా వుండేవని అయిన చెప్పారు.

తమ సంఘం ఒక నివేదికను ఇండోనేసియాకు పంపగలదని, నిర్ణయాలు తీసుకోవలసింది ఇండోనేసియా విదేశాంగ మంత్రి ఆదమ్మలాకియేనని అయిన తెలిపారు.

శ్రీ మాలికి ఈ నివేదికను జకర్తా సభకు పోవలసిన 11 దేశాలకు పంపుతారు. 11 దేశాల అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత ఆ తర్వాత గైకొనదగు చర్యలపై ఆలోచిస్తారు.

రష్యా, యుగోస్లావియాలు అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం పునరుద్ధరణకు సూత్రప్రాయంగా అంగీకరించాయని, తమకు ఉత్కంఠతో కూడా సంప్రతించాయని శ్రీ హోజన్ చెప్పారు.

శ్రీలంకకు కొత్త రాజ్యాంగం

భారత్ పక్షాన 5 రాజ్యాంగాల పరిశీలన

కొలంబో, జులై 13: శ్రీలంకకు కొత్త రాజ్యాంగం తయారుచేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ విషయంలో భారత రాజ్యాంగంతో సహా అయిదు దేశాల రాజ్యాంగాలను రాజ్యాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖవారు పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది.

వీరు భారత్‌తోపాటు యుగోస్లావియా, ఈజిప్టు, ఘనా, బ్రిటిష్ రాజ్యాంగాలను పరిశీలిస్తున్నారు. వీటి పరిశీలనకు అరుగురు సభ్యులుగల మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే నియమించారు. భారత రాజ్యాంగాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు ముఖ్యంగా ప్రాథమిక హక్కులకు సంబంధించిన ప్రకరణాన్ని ఈ సంఘం నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. శ్రీలంకలో 30 శాతం మంది ప్రజలు మత అల్పసంఖ్యాక వర్గాలకు చెందినవారు కాబట్టి వారికికూడ సమాన పౌర హక్కులు కలిగించాలని ప్రధాన మంత్రి అభిప్రాయపడుతున్నారు.

అధికారంలో ఉన్న పార్టీ ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చడానికి అయిదేళ్ల వ్యవధి చాలదని, అందుచేత దీన్ని పదేళ్లకు పెంచాలని అధికారంలో ఉన్న సంకీర్ణ సంఘటనలోని పార్టీల నాయకులు ప్రతిపాదించారని వచ్చినట్లు తెలుస్తున్నది. అయితే శ్రీలంక ఫ్రీడం పార్టీలోని కొంతమంది ఈ అభిప్రాయాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఈజిప్టు యుగోస్లావియాల రాజ్యాంగాలు, సిక్ పార్టీ నియంతృత్వానికి సంబంధించినవని అంటే శ్రీలంకకు అవసరంగాగాక పోవచ్చునని నుడికొందరు భావిస్తున్నారు.

వాడవరం పాల ప్రాజెక్టులో సమ్మె

రెండవ రోజున కూడా కొనసాగింపు

మద్రాసు, జులై 13: పాండిచేరిలోని మద్రాసు పాల ప్రాజెక్టు కార్మికులు నిన్నటి నుంచి ఒకవర్గవారు చేస్తున్న రెండవరోజు సమ్మె కొనసాగించారు

అయితే సమ్మెలో చేరిన కార్మికులు, అధికారులు సహా 48 వేల మందికి పైగా కార్డు హోల్డర్లకు పాలు సరఫరా చేయడం జరిగిందని పాలప్రాజెక్టు అధికారి తెలియజేశారు

ప్రాజెక్టు ప్రాంతంలో పరిస్థితి నిప్రశాంతంగా ఉన్నదని చెలియ్యడ్ మొన్న ఆ ప్రాంతంలో కొంతమంది కార్మికులు రాళ్లు రువ్వడం పోలీసుల జోక్యం కల్పించుకుని వారిని చెదరగొట్టారు. 25 మంది అరెస్టు, ఒక మిలా జామీను మీద విడుదల చేశారు

కేరళ ముస్లిం పొలిటికల్ సిబంది లాంఛనపు మ్మె

కొచ్చిన్, జులై 13: ఉద్యోగ పరిస్థితులను మెరుగుపరచాలన్న తమ కోరికను సాధించుకునేందుకు, నిరవధిక సమ్మె నిమిత్తం ప్రత్యక్ష చర్య ప్రారంభించడానికి ముందే సోమవారం కేరళ పురపాలకసంఘాల సిబ్బంది ఆగస్టు 17వ తేదీన ఒకరోజు లాంఛనపు సమ్మె జరుపుతారు.

అఖిల కేరళ మున్సిపల్, కార్పొరేషన్ సిబ్బంది సమాఖ్య ఆధ్వర్యాన నిన్న పట్టణ జరిగిన ప్రత్యేక ప్రతినిధుల సమావేశం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నది.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సి.జి. ఎ. జనార్దనన్ అధ్యక్షత వహించారు.

సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎల్. గోపినాథన్‌నాయర్ కన్వీనర్‌గా ఏడుగురు సభ్యులతో కార్యాచరణ సంఘం ఒకటి ఏర్పాటు అయింది.

మద్రాసు, జులై 13: ఇండియన్ కవున్సిల్ ఆఫ్ వరల్డ్ అఫైర్స్ అధ్యక్షులుగా పండిట్ ప్రాదయనాథ్‌కుంజ్రా మొన్న ఇక్కడ జరిగిన వార్షిక సమావేశంలో తిరిగి ఎన్నికైనారు.

దినఫలం

నూతన వ్యవహారాలకు: జులై 14 మంగళవారం—తిథి పంచమి. నక్షత్రం పంచమికాదు. 15 బుధవారం—మధ్యాహ్నం గం. 12—25 వరకు తిథి పంచమి. తరువాత పంచమికాదు. నక్షత్రం పంచమి.

ప్రయాణాలకు:- జులై 14 మంగళవారం—తిథి పంచమి. నక్షత్రం పంచమికాదు. (శ్రీవత్సయోగం పంచమి) 15 బుధవారం మధ్యాహ్నం గం. 12—25 వరకు తిథి పంచమి. తరువాత పంచమికాదు. నక్షత్రం పంచమి. (సౌమ్యయోగం పంచమి)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించగలరు.)

జన్మదినఫలం: జులై 14—ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీరు చేసే ప్రయత్నాలు కొన్ని వ్యర్థమై పోయినట్లు కన్పిస్తాయి. కాని వాటివలితాన్ని మీరు మరుసటి పని దగలరు. ఇదివరకు మీ యెడల ప్రతికూలంగా ఉన్నవారు కూడా యిప్పుడు మీ అభిప్రాయానికి గౌరవిస్తారు. ఆర్థిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో అనుకూలత లభిస్తుంది. ఆరోగ్యం సమామ్యగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది. శిష్యులు యాత్రలు చేస్తారు. విద్యార్

ఆంధ్ర ఇంజనీరింగ్ పరీక్షా ఫలితాలు

బి.ఇ. V(ఇంటిగ్రేటెడ్) మెకానికల్ బ్రాంచి

వాల్తేరు, జూలై 13: గత వేలో జరిగిన బి. ఇ. V (ఇంటిగ్రేటెడ్) పరీక్షలో కృతార్థులైన అభ్యర్థుల వెంబర్లు:—

ఫస్ట్‌క్లాస్ విత్ డిస్టింక్షన్: 1847 67 82 85 92 912 21.

ఫస్ట్‌క్లాస్: 1838 39 40 43 46 48 50 52 56 58 59 64 71 72 7376 78 81 86 93 900 06 07 09 11 14 16 1718 23 26 27 29 33 35 37 44 46 47 48

సెకండ్‌క్లాస్: 1845 51 53 61 75 91 94 99 901 02 03 04 15 20 22 28 31 32 36 40 43 45.

థియరీ

ఇండస్ట్రియల్ అడ్మినిస్ట్రేషన్: 1854 88 95 908 13 24 42.

హైడ్రాలికుమెషనరీ అండ్‌సిస్టమ్స్: 1854 95 908 13 24 42.

థియరీ ఆఫ్ మిషన్స్ II:—1854 88 908 13 42.

మెటలర్జీ:—1854 88 95 908 13 24 42.

పవర్‌ప్లాంట్ ఇంజనీరింగ్: 1854 88 95 908 13 24 42.

మెట్రాలజీ అండ్‌మెషన్‌టూల్స్: 1888 95 908 1324 42.

ఆటోమోటివ్ ఇంజనీరింగ్: 1854 88 95 913 24 42.

హీట్‌అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్: 1854 88 95 913 24 42.

ప్రాక్టికల్స్

హైడ్రాలికుమెషనరీ అండ్‌సిస్టమ్స్: 1854 88 95 908 13 24 42.

మెట్రాలజీ అండ్ మెషన్‌టూల్స్: 1854 88 95 924.

డిజైన్ ప్రాజక్టు అండ్ వివా: 1854 88 95 908 13 24 42.

బి ఇ. V/V మెకానికల్ మెరైన్

ఫస్ట్‌క్లాస్ విత్ డిస్టింక్షన్: 1952

ఫస్ట్‌క్లాస్: 1955 58.

సెకండ్‌క్లాస్: లేదు.

1957 నంబరు విద్యార్థి హైడ్రాలిక్సు మెషినరీ అండ్ సిస్టమ్స్ లోకాక మిగిలిన సబ్జెక్టులలో పాసైనారు.

ఈ దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును.:—1844 60 63 66 69 77 79 83 87 89 96 919 30 38 39 51 53 54 56

బి ఇ. III III (సైన్స్ గ్రాడ్యుయేట్స్) మెకానికల్ బ్రాంచి

ఫస్ట్‌క్లాస్ విత్ డిస్టింక్షన్: లేదు.

ఫస్ట్‌క్లాస్: 2147 49 53 56 61 62 64 69 70 73 74

సెకండ్‌క్లాస్: 2166 76 77 80 82 83.

2158 నెంబరు విద్యార్థి (1) అప్లయిడ్ థర్మోడైనమిక్సు—11 (రిపీట్) (2) ఇయర్ ఆఫ్ మిషన్స్—11, (3) హీట్ అండ్‌మాస్ ట్రాన్స్‌ఫర్ (4) ఎలెక్ట్రికల్ సబ్జక్టు, ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో కాక మిగిలిన సబ్జక్టులలో ఉత్తీర్ణుడైనారు.

2179 నెంబరు విద్యార్థి (1) థియరీ ఆఫ్ మిషన్స్—11, (2) హైడ్రాలికు మెషినరీ అండ్‌సిస్టమ్స్ (రిపీట్)లో కాక మిగిలిన సబ్జక్టులలో ఉత్తీర్ణుడైనారు.

ఈ దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును.:—2145 46 48 52 55 67 68 71 72 75 81

సినిమా పనివారి కొత్త వేతనాలు

కాకినాడలో అభ్యర్థన

కాకినాడ, జూలై 13: వేతన పునర్వ్యవస్థీకరణకు ముందుగా తాత్కాలిక సహాయంగా రు. 40 లు అందరు పని వారికి యివ్వాలని కాకినాడ సినిమా సిబ్బంది కోరారు. పంబ మూర్తి పార్కులో సమావేశం జరిపారు జీవన వ్యయసూచితో కరువుభత్యాన్ని అత పరచాలన్నారు. కొంతమంది సిబ్బందిని తాత్కాలికంగా పరిగణించుకున్న కొందరు ఎగ్జిబిటర్లు వైఖరి పట్ల ఆందోళన వ్యక్త పరచారు. సిఐటియు నాయకుడు శ్రీ పి. మల్లయ్యా అధ్యక్షత వహించారు.

కార్మిక మంత్రికి, సంస్థల యజమానులకు సమర్పించిన వినతిపత్రం వివరాలను తూర్పుగోదావరి జిల్లా సిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. బాలాజీ దాసు వివరించారు. ఆగస్టులో 15 లోగా కొత్త వేతనాలను అమలు పరచాలన్నారు. శేషాద్రి రాష్ట్ర వ్యాపితంగా ఆందోళనజరిపేయిం ఆంధ్రప్రదేశ్ సినిమా సిబ్బంది సమాఖ్య యోచిస్తున్నదన్నారు.

హైదరాబాద్‌లో జరుగుతున్న త్రైపాక్షిక సమావేశంలో పాల్గొనడానికి శ్రీ కె. రామకోటయ్య సమావేశం వారు ఎన్నుకున్నారు. శ్రీ వి. రామారావు, శ్రీ కె. రామకోటయ్య, శ్రీ కె. నరసింహ మూర్తిలు కూడా ప్రసంగించారు. శ్రీ కె. రామకృష్ణారావు వందన సమర్పణ చేశారు.

రాష్ట్ర వార్తలు

ఆంధ్ర నాటక కళా పరిషత్ మహా బిల

విజయవాడలో సెప్టెంబరు 5,6, 7,8 తేదీలలో,

విజయవాడ, జూలై 13: ఈ సంవత్సరం ఆంధ్ర నాటక కళాపరిషత్తు 26వ వార్షిక మహాసభలు నాటక నాటికల పోటీలు సెప్టెంబరు 5, 6, 7, 8 తేదీలలో విజయవాడలో నిర్వహించడానికి ఇక్కడ సమావేశమైన కార్యవర్గ సమావేశంలో నిర్ణయించబడింది.

నాటక నాటికల పోటీలకు దరఖాస్తు చేయబడిన ప్రదర్శనల ప్రాథమిక పరిశీలన 15—7—70 నుండి జరగడానికి కూడా నిశ్చయించబడింది.

ఈ వార్షిక మహాసభలు నిర్వహించటానికి పురపాలక సంఘాధ్యక్షులు డా. గద్దె పూర్ణచంద్రరావు(అధ్యక్షులు)గాను, శ్రీ గద్దె పూర్ణచంద్రరావు (కన్వీనరు)గాను ఏర్పాటు చేయబడ్డారు.

శ్రీ మన్నవ గిరిధరరావు ఎం. ఎల్. సి. (అధ్యక్షులు) శ్రీ బొడ్డుపల్లి సోమయాజులు, శ్రీ జొన్నలగడ్డ జ్యోషి (ఉపాధ్యక్షులు) శ్రీ నందమూరి సత్యనారాయణరావు (ప్రధాన కార్యదర్శి), శ్రీ జవ్వా పాండురంగారావు (సహాయ కార్యదర్శి) సర్వశ్రీ గుమ్మడి కుటుంబరావు, దగ్గుపాటి వీరయ్య, పి. యస్. వెంకటేశ్వరరావు, యం. వెంకట్రావు (కార్యవర్గ సభ్యులు)

పాల్వంచలో స్టేట్ బ్యాంకుకు ప్రారంభోత్సవ

కొత్తగూడెం, జూలై 13: ఖమ్మంజిల్లా పాల్వంచ, బూర్గంపాడులలో మాతవంగా నిర్మించిన హైదరాబాదు స్టేటు బ్యాంకులకు యిటీవల ప్రారంభోత్సవం జరిగింది.

బూర్గంపాడులో నెంకొల్పిన స్టేటు బ్యాంకుకు మండల వికాసాధికారి శ్రీ ఏ. ఎస్. పి. శర్మ ప్రారంభోత్సవం గావించారు. ప్రభుత్వ అధికారులు, గ్రామస్థులు పాల్గొనగా ఈ ప్రారంభోత్సవ సభకు హాజరయ్యారు.

కొత్తగూడెం బ్రాంచి మేనేజరు శ్రీ పి. లక్ష్మీ నారాయణ ఈ సందర్భంగా ప్రసంగిస్తూ స్టేటు బ్యాంకుల స్థానమోద్దేశం ప్రజల సౌకర్యార్థమేనని, ప్రజలు దీనిని ఉపయోగించుకోవాలని అన్నారు.

తాడిమళ్ళ జగన్నాథ స్వామికి సన్మానం

భీమవరం, జూలై 13: యూరప్, అమెరికా, కెనడా, జపాన్ ప్రాంతాలలో పర్యటించి సాంస్కృతిక ఉపన్యాసములు యిచ్చి స్వదేశం తిరిగి వచ్చిన న్యాయవాది శ్రీ తాడిమళ్ల జగన్నాథస్వామికి భీమవరం రైల్వేస్టేషన్‌లో స్వాగతం యిచ్చారు. వివిధ సంస్థల వారు స్వాగత వచనాలు పలికారు. స్థానిక న్యాయవాద సంఘం వారు శ్రీ పట్టాభి రామయ్య అధ్యక్షతను సన్మాన సభ ఏర్పాటు చేశారు. శ్రీ జగన్నాథస్వామి తమ పర్యటన అనుభవాలను వివరించారు. శ్రీ మోహనదాసు వందన సమర్పణ చేశారు.

మూడు నెలలుగా జీతాలు లేని ఉపాధ్యాయులు

నరసాపురం, జూలై 13: విద్యాశాఖా మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు యిచ్చుటకు వచ్చిన సందర్భంలో పురపాలక ప్రాథమిక విద్యాయులు పురపాలక విప్లవాత్మక భవనం వద్ద కలసి కొని విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

పురపాలక సంఘానికి గ్రాంటులు రాకపోవడం వలన ఏప్రిల్, మే, జూన్ లకు జీతాలు లేవని వెంటనే గ్రాంటు విడుదల చేసి జీతములు వెంటనే యిచ్చునటుల పురపాలక సంఘానికి ఆదేశమివ్వవలసిందని మంత్రి కోరారు.

సీనియర్ ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులుగా ప్రమోట్ చేయుటలో సక్రమమైన విధానము పురపాలక సంఘం అవలంబించక పోవి కారణంగా లౌకిక దురవస్థకు లోనగుచున్నారని మంత్రికి విన్నవించారు.

కొరసవాడ హరిజన కాలనీ

సారవకోట, జూలై 13: శ్రీకాకుళం జిల్లా సారవకోట సమితికి చెంది కొరసవాడలో 120 మంది హరిజన కుటుంబాలకు సామూహికంగా నిర్మించిన కాలనీకి జిల్లా కలెక్టర్ శ్రీ బి. యస్. యుగంధర్ యిటీవల ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ టి. మునె వెంకటప్ప సబ్‌కలెక్టర్ (టెక్కలి), శ్రీ ఎల్. వేణుగోపాలరావు బి. డి. ఒ., శ్రీ కె. వి. రమణరావు తహసిల్దార్ ప్రభృతులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

పిరావురంలో 100 మంది గిరిజనులకు, కొరసవాడలో 120 మంది హరిజనులకు చీరలు, దోపెతులు శ్రీ యుగంధర్ పంచి పెట్టారు.

గుంటూరు ప్రెస్‌క్లబ్ కార్యవర్గం

గుంటూరు, జూలై 13: గుంటూరు ప్రెస్‌క్లబ్ వార్షిక సర్వసభ్య సమావేశంలో క్రింది వారు 1970—71 సంవత్సరమునకు కార్య నిర్వాహక వర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ మన్నవ గిరిధరరావు ఎం. ఎల్. సి. (అధ్యక్షులు) శ్రీ బొడ్డుపల్లి సోమయాజులు, శ్రీ జొన్నలగడ్డ జ్యోషి (ఉపాధ్యక్షులు) శ్రీ నందమూరి సత్యనారాయణరావు (ప్రధాన కార్యదర్శి), శ్రీ జవ్వా పాండురంగారావు (సహాయ కార్యదర్శి) సర్వశ్రీ గుమ్మడి కుటుంబరావు, దగ్గుపాటి వీరయ్య, పి. యస్. వెంకటేశ్వరరావు, యం. వెంకట్రావు (కార్యవర్గ సభ్యులు)

పాల్వంచలో స్టేట్ బ్యాంకుకు ప్రారంభోత్సవ

కొత్తగూడెం, జూలై 13: ఖమ్మంజిల్లా పాల్వంచ, బూర్గంపాడులలో మాతవంగా నిర్మించిన హైదరాబాదు స్టేటు బ్యాంకులకు యిటీవల ప్రారంభోత్సవం జరిగింది.

బూర్గంపాడులో నెంకొల్పిన స్టేటు బ్యాంకుకు మండల వికాసాధికారి శ్రీ ఏ. ఎస్. పి. శర్మ ప్రారంభోత్సవం గావించారు. ప్రభుత్వ అధికారులు, గ్రామస్థులు పాల్గొనగా ఈ ప్రారంభోత్సవ సభకు హాజరయ్యారు.

కొత్తగూడెం బ్రాంచి మేనేజరు శ్రీ పి. లక్ష్మీ నారాయణ ఈ సందర్భంగా ప్రసంగిస్తూ స్టేటు బ్యాంకుల స్థానమోద్దేశం ప్రజల సౌకర్యార్థమేనని, ప్రజలు దీనిని ఉపయోగించుకోవాలని అన్నారు.

తాడిమళ్ళ జగన్నాథ స్వామికి సన్మానం

భీమవరం, జూలై 13: యూరప్, అమెరికా, కెనడా, జపాన్ ప్రాంతాలలో పర్యటించి సాంస్కృతిక ఉపన్యాసములు యిచ్చి స్వదేశం తిరిగి వచ్చిన న్యాయవాది శ్రీ తాడిమళ్ల జగన్నాథస్వామికి భీమవరం రైల్వేస్టేషన్‌లో స్వాగతం యిచ్చారు. వివిధ సంస్థల వారు స్వాగత వచనాలు పలికారు. స్థానిక న్యాయవాద సంఘం వారు శ్రీ పట్టాభి రామయ్య అధ్యక్షతను సన్మాన సభ ఏర్పాటు చేశారు. శ్రీ జగన్నాథస్వామి తమ పర్యటన అనుభవాలను వివరించారు. శ్రీ మోహనదాసు వందన సమర్పణ చేశారు.

కాకినాడలో అవాడ్ స్త్రీ భవనం

వీరేశలింగం పేరిట ఏర్పాటు

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, జూలై 13: శ్రీ కందుకూరి వీరేశలింగం గారి 122వ జయంతి సందర్భమున ఇటీవల కాకినాడ అబలా శాంతిభవనంలో శ్రీమతి లక్ష్మీ మాలకొండయ్య "వీరేశలింగం మహిళా భవనంకు పునాదిరాయి వేశారు. పది వేల రూపాయలతో దీని నిర్మాణం జరుగుతుంది. సగం సొమ్ము శ్రీ దురుశేటి అప్పారావు (అబలా శాంతి భవనం స్థాపకులు) రెడ్‌క్రాస్ వారు నాల్గవ వంతు, సంక్షేమ నిధి మంచి నాల్గవ వంతు విరాళాలతో అనాథ స్త్రీల కార్యక్రమము ఏర్పాటవుతుందని తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్య చెప్పారు. శ్రీ వీరేశలింగంగారి బోధనలు, సంస్కరణలు ప్రకటితమయ్యే కార్యక్రమాలు ఏర్పాటయ్యాయని చెప్పారు.

జయంతి సభకు శ్రీ పైందా వెంకటనారాయణ (ఎం. ఎల్. సి) అధ్యక్షత వహించారు.

శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ పి. విశ్వేశ్వందమూర్తి "వీరేశలింగం సాహిత్య రత్నాలు;; (శ్రీ తారకం రచన) అనే గ్రంథాన్ని ఆవిష్కరించారు. శ్రీ పి. వి. కె. రావు, (ఎం. ఎల్. ఎ), మమ్మయ్యలు స్థిరంకాదనే మంచి కార్యాలే చిరస్థాయిగా నిలిచి పోతాయనీ, అన్నారు. సంఘంలో వ్యయాసాలు తొంగించడానికి శ్రీ వీరేశలింగం వంతులు చేసిన కృషిని వివరించారు. శ్రీ తారకం వందన సమర్పణ గావించారు. (స్వ. వి)

ముమ్మిడివరం సమితి సంఘాలు

వీరేశలింగం పేరు పెట్టడానికి నిర్ణయం

అమలాపురం, జూలై 13: ముమ్మిడివరం సమితి సమావేశం యిటీవల జరిగింది. శ్రీ ఆకాశం సన్యాసి అనే చిట్టిబాబు (సమితి అధ్యక్షులు) అధ్యక్షత వహించారు. శాసన సభ్యులు శ్రీ కె. ప్రభాకరరావుతో సహా 34 మంది సభ్యులు హాజరయినారు.

సమితి అధ్యక్షులుగా గల కొన్ని సంస్థలకు శ్రీ కందుకూరి వీరేశలింగం పేరు పెట్టాలని తీర్మానించారు. శ్రీ పంతులుగారి 122వ జయంతి సందర్భంగా యీ నిర్ణయాన్ని తీసుకున్నారు.

సమితి సభ్యులను శ్రీ చిట్టిబాబు అభినందించారు.

రాజమండ్రిలో రాజ్యలక్ష్మి సాంకేతిక సంస్థ

రాజమండ్రి, జూలై 13: వీరేశలింగం 122వ జయంతి సందర్భంగా రాజ్యలక్ష్మి సాంకేతిక సంస్థకు మహిళా సంక్షేమ మంత్రి శ్రీమతి రోదామిశ్రీ ప్రారంభోత్సవం చేశారు. కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ అధ్యక్షులు శ్రీమతి బ్రమ్మ అధ్యక్షత వహించారు. వీరేశలింగం దంపతుల సేవలను వ్రస్తుతించారు. శ్రీమతి అడ్డేపల్లి వివేకానందదేవి స్వాగతం చెప్పారు. పరికరాల కొనుగోలుకు రాష్ట్ర సంక్షేమ నిధి నుంచి పదివేల రూపాయలు యిచ్చినందుకు ఆమె కృతజ్ఞత తెలియ జేశారు. భవనాన్ని యిచ్చిన పౌరకారిణి సమాజ వారికి కూడా కృతజ్ఞత తెలిపారు.

జిల్లా కలెక్టరు శ్రీ మాలకొండయ్య వందన సమర్పణ చేశారు. శ్రీమతి లక్ష్మీ మాలకొండయ్య శ్రీ వీరేశలింగం చిత్రపటాన్ని ఆవిష్కరించారు. (స్వ. వి)

పేరాల భవన నిర్మాణ సహకార సంఘం

పేరాల, జూలై 13: పేరాల భవననిర్మాణ సహకార సంఘం పేరాలకు ఈ క్రింది నూతన పాలక వర్గము వారిని ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు: కార్యం పూడి సుబ్బారావు: అధ్యక్షులు, బండూరు రామస్వామి: కార్యదర్శి, కె. నారాయణరావు: , బి. సత్యనారాయణ, ఎన్. లతీప్, గోలి పాండురంగారావు, దే. టాయాకోబు, జి. జార్జి పెద్ది డైరెక్టరులు.

కొత్తగూడెం సమితి అధ్యక్షునికి సన్మానం

కొత్తగూడెం, జూలై 13: కొత్తగూడెం ఉపాధ్యాయ సంఘం వారు ఇటీవల సమితి అధ్యక్షులు శ్రీ చేకూరి కాళయ్యకు సమితి సమావార కేంద్రంలో సన్మానం గావించారు. ఈ సన్మాన సభకు మండల వికాసాధికారి శ్రీ మారి బ్రహ్మానందశాస్త్రి అధ్యక్షత వహించారు.

శ్రీ యుం. ఎ. సత్తార్ మరియు శ్రీ పెకు నూరా శ్రీ కాళయ్యకు పూలమాలలు వేశారు. ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ ఎం. ఎ. రఉఫ్ అతిథులకు స్వాగతం చెప్పారు.

రామవరం చేతాజీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ టి. వి. రామరాజు సన్మానపత్రం సమర్పించారు. కొత్తగూడెం సమితి యందు వివిధ అభివృద్ధి పనులను విజయవంతంగా చేబట్టిన శ్రీ కాళయ్యను వక్తలు అభినందించారు. విద్యాభివృద్ధి ఎడల ఆయన కనబరచిన శ్రద్ధకు వక్తలు కృతజ్ఞత తెలిపారు.

శ్రీ చేకూరి కాళయ్య ఉచితరీతిన సమాధానమిచ్చారు. కాకర్ల ఉపాధ్యాయులు శ్రీ పి. ఆంజనేయ శాస్త్రి వందన సమర్పణ చేశారు.

కాకినాడ స్టేట్ బ్యాంకు సిబ్బంది సహకార గృహ నిర్మాణ సంఘం

కాకినాడ, జూలై 13: కాకినాడ స్టేట్ బ్యాంకు సిబ్బంది గృహనిర్మాణ సంఘానికి యీ దిగువ వారు డైరెక్టర్లుగా ఎన్నికయినారు. శ్రీ సి. రామమోహనరావు ఎక్సుఆఫీషియో అధ్యక్షులు, శ్రీ పి. కృపానందం ఉపాధ్యక్షులు, శ్రీ ఆర్. సూర్యనారాయణరావు కార్యదర్శి, శ్రీ కె. ఎల్. స్వామి కోశాధికారి, శ్రీ యు. కృష్ణమోహన్, శ్రీ కె. పి. వి నాయక రావు డైరెక్టర్లు. సహకార సంఘాల సబ్ రిజిస్ట్రారు శ్రీ జి. ఆంజనేయులు ఎన్నికను జరిపించారు.

నర్సరావుపేట భూమి తనఖా బ్యాంకు వసూళ్లు

నర్సరావుపేట, జూలై 13: నర్సరావుపేట సహకార భూమి తనఖా బ్యాంకు జూన్ 30కి వసూలు చేయవలసిన డివాండు రు. 23,21,440 పూర్తిగా వసూలుచేసింది ఈమధ్యరిగా యీ బ్యాంకు గడచిన 20 సంవత్సరముల నుంచి పూర్తిగా వసూలు చేయగలుగుచున్నది.

విజయవాడ, జూలై 13: భారత సేవక సంఘం, విజయవాడ, అధ్యక్షులు శ్రీ సుంకర కనకారావును దక్షిణ మధ్య మండల రైల్వే వినియోగదారుల సలహా సంఘ సభ్యులుగా మరో రెండు సంవత్సరాలపాటు నియమించబడ్డారు.

"భారతదేశాన్ని రక్షించండి"

ఆగస్టునుండి ప్రచారారంభం

—శ్రీ పెండేకంటి వివరణ

కర్నూలు, జూలై 13: భారతదేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించండి అనే నినాదంలో దక్షిణభారత దేశంలో విరివిగా ప్రచారం చేసేందుకు గాను (సిత) కాంగ్రెసు కార్యవర్గ తీర్మానం ప్రకారం ఆగస్టు నుండి ప్రారంభించబడునని అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య తెలియజేశారు.

1970 జూలై 20, 21 తేదీలలో ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో దక్షిణ రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మైసూరు, కేరళ రాష్ట్రాల కాంగ్రెసు కార్యవర్గ సమావేశం (సిత) కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప అధ్యక్షతన జరుగుతుంది. ఈ సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులతో పాటు ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీ వీరం నంజేవ రెడ్డి, కామరాజనాడార్, మైసూరు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, లోకసభ సభ్యులు కూడా హాజరు కాగలరు అని శ్రీ సుబ్బయ్య తెల్పారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ పెండేకంటి ఇంకా ఇలా అన్నారు:

దేశంలోని ఇతర ప్రతిపక్ష పార్టీలు, ప్రజాస్వామ్యం పైన, మతాతీత విధానం పైన నమ్మకం కల వారిని మా పార్టీలో చేర్చుకొనుటకు తిర్మానించాము. ముఖ్యంగా దేశంలో మత కలహాలను రేకెత్తించకుండ భారతదేశ గౌరవ ప్రతిష్టలు కాపాడడానికి గట్టిగా కృషి చేయడమే మా ఉద్దేశ్యము అన్నారు.

రాష్ట్రంలో జూలై 28 న జరిగే శాసన మండలి ఎన్నికలను గురించి ప్రసంగిస్తూ తిరుపతిలో అభ్యర్థి నిర్ణయం జరుగునని అని శ్రీ పెండేకంటి అన్నారు. (స్వ. వి.)

—— ః ః ——

డా॥ కోట నిత్యానందశాస్త్రి

ఆంధ్ర ఆయుర్వేదబోర్డు సభ్యులుగా నియామకం

విజయవాడ, జూలై 13: ఆనంద్ ఆయుర్వేదిక్ అవుషధ పరిశోధన సంస్థ సంస్థాపకులు డాక్టర్ కోట నిత్యానందశాస్త్రిని ఆంధ్ర ఆయుర్వేద బోర్డు సభ్యులుగా నియమించిన సందర్భంలో ఆయనకు ఇక్కడ సన్మానం జరిగింది. అఖిల భారత భారత సేవక సమాజ అధ్యక్షులు (బర్లీ) శ్రీ టి. రామచంద్రన్ అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ భారత సేవక సంఘార్గ వైజింగ్ కార్యదర్శి శ్రీ ఎం. సుబ్బారావు, హోమియో సలహా నిపుణులు డాక్టర్ బొడ్డపాటి హరినారాయణ ప్రసంగిస్తూ డాక్టర్ కోట నిత్యానందశాస్త్రి శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాలలో పట్టభద్రులై దేశంలో అవుషధ నిర్మాణం పెంపొందనిదే ఆయుర్వేదం అభివృద్ధి చెందదని గుర్తించి కొండాపల్లిలో ఆనంద ఆశ్రమము అనే పేరుతో ఔషధీ ఉద్యానవనాన్ని నెలకొల్పారని పేర్కొన్నారు. అవుషధుల స్వరూప, స్వభావ, ప్రయోగాలను వివరిస్తూ ఆయన ఆనేక వ్యాసాలు వ్రాశారని, అవుషధీ విజ్ఞాన సర్వస్వం, భారతీయ వైద్య విజ్ఞానం; 'సుదీముఖ సిద్ధాంతం మొదలైన గ్రంథాలు రచించి ఆయుర్వేద వైద్య విద్యా ప్రచారానికి అవుషధీ విజ్ఞాన విస్తరణకు ఎనలేని సేవ చేశారని ప్రశంసించారు.

తమకు జరిగిన సన్మానానికి డాక్టర్ నిత్యానందశాస్త్రి ఉచితరీతిని స్రతిపచనం పలికారు.

ఆమెరికా దేశపు వనిత కుమారి డయానా బాంకో ప్రత్యేకాహ్వానంపై ఈ సన్మాన సభకు హాజరైనారు.

—— ః ః ——

చిలకలూరిపేటలో పాఠశాల

రోటరియన్ల కృషి

చిలకలూరి పేట, జూలై 13: చిలకలూరి పేట కొత్త రోటరీక్లబ్‌కు రోటరియన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గుస్సాప్ రషిద్ చార్టర్‌ను బహూకరించారు.

రోటరీవారి సుగాలి కాలనీలో ఉమ్మడి బావికి ఆయన ప్రారంభోత్సవం గావించారు. బావిని చిలకలూరిపేట రోటరీక్లబ్ వారు త్రవ్వించారు. రోటరీక్లబ్ వారు కొత్తగా నిర్మించిన పాటశాలలో చేర్చుకొన్న సుగాలి బాలలకు పుస్తకాలు, పలకలు, మిఠాయిలు పంచిపెట్టారు.

శ్రీ వి. సూర్యప్రకాశం ప్రధాన అతిథికి స్వాగతంచెప్పారు. క్లబ్‌వారి కార్యక్రమాలు వివరించారు.

సభ్యులను శ్రీ వి. ఉమామహేశ్వరరావు పరిచయం చేశారు.

ఆర్. వి. ఎస్. సి. వి ఎస్. ఉన్నతపాఠశాలపద్ద ఇఇ్రాక్ట్ క్లబ్‌కు శ్రీ జి. పుల్లారావు ప్రారంభోత్సవం గావించారు.

శ్రీ కె. వి. నరసింహారావుప్రసంగించారు.

సావనీరును శ్రీ బి. హనుమంతరావు విడుదల చేశారు.

నర్సారావుపేట ఆర్. డి. ఒ. శ్రీ ఎస్. నాగభూషణరావు ప్రసంగించారు. తుపానుకు గురయిన 136 మంది సుగాలీలకు యిల్లు కట్టించినందుకు చిలకలూరిపేటలో కొత్త ప్రాథమిక పాటశాలను నిర్మించినందుకు రోటరియనులను అభినందించారు.

ఆదర్శప్రాయంగా సమాజానికి సేవ చేయవలసిందిగా రోటరియన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గుస్సాప్ రషిద్ కోరారు.

ప్రతిభావంతులయిన విదా ర్థులకుఅవార్డు యిచ్చారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ ఎం. ఎ. రషీద్‌ఖాన్ వందన సమర్పణ చేశారు.

అశ్వారావుపేట సమితిలో అభివృద్ధి పనులకు 11 లక్షలు

కొత్తగూడెం, జూలై 13: ఖమ్మం జిల్లా అశ్వారావుపేట పంచాయితీ సమితిలో వివిధ అభివృద్ధి పనులకు 1970—71 సంవత్సరానికి రూ. 11 లక్షలు కేటాయించారు.

సమితి సర్వసభ్య సమావేశమునకు, స్థానిక సంఘముల సమావేశములకు సమితి అధ్యక్షులు శ్రీ కందిమల్ల వెంకట రామారావు అధ్యక్షత వహించారు. బి.డి.ఒ. శ్రీ పీతరాంసింగ్ వార్షిక నివేదికను సమర్పించారు.

సమితి యందలి గిరిజన పంచాయితీలు సమావేశంవారు రూ. 512630 లు, వ్యవసాయం మరియు విద్యాభివృద్ధికొరకు రూ 3 లక్షల 32 వేలు కేటాయించడం జరిగింది. గిరిజన గ్రామాలలో 7 ఆశ్రమ పాటశాలల నిర్మాణార్థం రూ. 75 వేలు కూడా మంజూరు చేశారు.

పశు సంవర్ధక పథకమునకు రూ.23500లు, చిన్నతిపిరాడల పోర్యమునకై రూ. 22 వేలు, కుటీరపరిశ్రమల స్థాపనకై రూ. 45630 లు, మరియు నూతన బావుల త్రవ్వకమునకు గాను 40 వేల రూపాయలను కూడా సమావేశంవారు మంజూరు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులశాఖ మరియు రహదార్లు భవనముల శాఖ

టిట్ టెండర్ నోటీసు నెం. 5/70-71 హెచ్. డి.

1. పేర్కొనిన లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిన ఈ క్రింద కనబరిచిన పనులకొరకు, టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదార్లు, భవనములశాఖ) చిత్తూరు వారిచే క్రొత్త నిబంధనల ప్రకారము నమోదుకాబడిన, 3వ తరగతికి చెందిన కంట్రాక్టర్లనుండి (III class Registered contractors) 4—8—70 తేదీ సాయంకాలము 4—00 (I. S.T.) గంటల వరకు తీసికొనబడును. అదే రోజున, సాయంత్రము 4 గంటల 5 నిమిషములకు టెండర్లు తెరువబడును.

2. టెండరు ఫారములు పగిళ్లా ఆఫీసు పనిచేయు కాలములో 30—7—70 మొదలు 4—8—70 వరకు అమ్మవు పద్దుతోపాటు టెండరు ఫారము ఖరీదు, చిత్తూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు [రహదార్లు భవనములు వారిపద్దు నకు "III Other Remittances" క్రిందిచి ఆఫీసునుండి పొందవచ్చును. ఈ కట్టనపొమ్ము ఏ పరిస్థితులలోనూ వాపసు యివ బడదు.

3. క్రింద కనబరిచిన ధరావత్తు సొమ్ము ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదార్లు మరియు భవనములు చిత్తూరువారి పద్దునకు "రెవెన్యూ డిపాజిట్లు" (Revenue Deposit) క్రింద చెల్లించి చెలానును టెండరు ఫారముతోపాటు జతపరిచి టెండరు వేయవలయును. ధరావత్తు సొమ్ము చలానా జతపర్చని టెండర్లు చెల్లనేరవు.

గమనిక:

1. టెండర్లు వేయగోరువారు తమకు టెండరు ఫారములు కావలయునను దరఖాస్తును 28—7—70 తేదీగాని, అంతకు పూర్వముగాని దాఖలు చేయవలయును. ఈ ధరఖాస్తును 30—7—70 తేదీన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఉత్తర్వుతో వాపసు తిసికొని టెండరు ఫారము ఖరీదు ధరావత్తు సొమ్ము కట్టవలయును.

2. సెక్యూరిటి డిపాజిట్టునకు బదులు బిల్లులనుండి ముందుగా 7½ శాతము కట్టుకొనబడును.

3. క్రొత్త నిబంధనల ప్రకారము నమోదుకాబడిన కూడవతరగతికి చెందిన కంట్రాక్టర్లు టెండర్లు మాత్రమే వరిశీలించబడును.

4. ఏ టెండరునూగాని, అన్ని టెండర్లునూగాని, కారణము తెలుపకయే నిరాకరించుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు అధికారము గలదు.

వరుస నెం.	పని వివరములు	కం టాక్టు వర్గము	ధరావతు సొమ్ము రు. పై.	టెండరు ఫారము ఖరీదు	పని చేయుటకు పట్టు కాలము
57.	స్పెషల్ రిపేరు పని—మచ్చాపురం—చిత్తూరు—బెంగుళూరు రహదారి కి. మీ. 157-51 నుండి 180-25 వరకు (మైలు 97/7 నుండి 112/0) వరకు	లమ్‌సమ్	రు. పై. 3000	20-60	8 నెలలు.
58.	స్పెషల్ రిపేరుపని—కుప్పం—పలమనేరు — రహదారి — కిలో మీటర్లు 0.0 నుండి 16.00 వరకు (మైలు 0/0 నుండి 10/0) వరకు.	లమ్‌సమ్	2750	20-60	12 నెలలు
59.	స్పెషల్ రిపేరుపని—పుంగనూరు—పులిచెర్ల రహదారి కి. మీ. 32.00 నుండి 60.8 (మైలు 20/0 నుండి 38/0).	లమ్‌సమ్	2800	20-60	12 నెలలు

(సం) కె. జనార్దన్,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
రహదారులు, భవనములశాఖ, చిత్తూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్

న

మార్కెట్ ధరలు

బొంబాయిమార్కెట్

బొంబాయి, జులై 13: మొన్న బొంబాయి మార్కెట్‌లో క్లోజింగ్ వేళకు భావాలు శుచిధంగా వున్నాయి.

వెండి

రెడి	496—00

బంగారము

స్టాండర్డ్ బంగారము రెడి	179—00
మంత్లీ	160-00

ప్రత్తి

బ్రోంగాల్‌కాట్	351—372
వాష్టర	442—541
బారిల్డ	520—544
ఎలక్ట్రాబోచ	605—632

నూనె గింజలు

వాయిదా వ్యాపారం

ఆముదాలు — సెప్టెంబరు	135—50
తక్కువ	135—62
తక్కువ	133—00
అవిసెలు : జులై	170—50
ఎక్కువ—తక్కువ	170.50—169.00
సెప్టెంబరు	162—00
ఎక్కువ	162-50
తక్కువ	160—50

వేరుశెనగ

లోల్డ్— రెడి	112—00
విజాపూర్	114-00
కోరమాండల్	117-00
క్వాలిటి రెడి	116—00
నూనె రెడి	48—25

అవిసె

చిన్నవి	80-00
పెద్దవి	83-00
నూనె	36-50

ఆముదాలు

మద్రాసు రెడి	69-00
లోల్డ్ రెడి	68-00

ఆముదము

మొదటి పట్టు	34—00
కమర్షియల్	31—00

మిరియాలు

నల్లమిరియాలు రెడి	395-00
సెప్టెంబర్	830-00
జూలై	795—00

నూళ్లు

వెండి కోస్	మొదటి	100— 18-70
		120— 16-47
		150— 15-57
వెండి కోస్	మొదటి	100- 18-60
		120- 16-40
		150- 15-16

పందదార ధరలు

పి. క్వింటాల్ 1కి	175-00
డి.	171-00

కిరాణా

మెంతాల్	142-00
పాదరసం	7550-00
కర్పూరం	31-00
లవంగాలు	1620-00
కాశియా	760—00
కొబ్బరినూనె	71-50

మద్రాసు మార్కెట్

మద్రాస్, జులై 13:

వెండి ధరలు

వెండి కిలోగ్రాం	515—00
వెండి చిల్లర ధర 99 గ్రాం.	5—25
లోకల్ సిల్వర్ కిలోగ్రాం	505—00

బంగారం ధరలు

(14 క్యారెట్ల బంగారం)

1 గ్రాం చిల్లరగా	12—25
నగల బంగారం 22 క్యారెట్లు	
1 గ్రాం చిల్లరగా	18-50
24 క్యారెట్‌లు శుద్ధ బంగారం	
10 గ్రాములకు	184—00

వాయిదాలరూపాన్నిస్తారు
BAZA
వాయిదాలరూపాన్నిస్తారు
3 బాండ్ల ఆటోవర్డ్ పోర్టు
ఇంపోర్టెడ్ ట్రాన్సిస్టర్ రేడియో
వెలసిరుగు 5½ వాయిదాలు
వాయిదాలరూపాన్నిస్తారు
HIND AGENCIES (32) KOLHAPUR ROAD, DELHI-7

ముఖ్యమైన వార్త

వెలకు రు 10 వంతున వాయిదాలలో చెల్లించి ప్రఖ్యాత 1970 మాడల్, 5 ఏండ్ల గ్యారంటీ గల రష్టన్ డీలక్స్ ట్రాన్సిస్టర్‌ను పొందండి. దీనికి కలర్ కేసులు గలవు. చక్కని ఫినిషింగ్‌లో అమర్చబడినది. తగ్గింపు ధర: రూ. 245. మాత్రమే. కనీవాకుతమ పూర్తి వివరాలు, నరియైన అడ్రస్ ఇంట్రెస్ట్‌లో వ్రాయగలరు. పార్సిల్ ద్వారా పంపబడును.
RADIO SYNDICATE (APT)
897, Gandhi Nagar, Delhi-31.

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగి వద్ద చిల్లరగా 100 కిలోగ్రాములకు	
టోకు ధర (నామినల్)	460-00
అమ్మకం పన్ను అదనం	
చిల్లర ధర కిలో 1 కి	5—20

వేరుశెనగ కాయలు

80 కిలోగ్రాంలు	
కొత్త వేనవికాలపువంట	187-00

ఆముదం

100 కిలోగ్రాంలు	
చిల్లర ధర	355-00
టోకు ధర	340-00
సేలం—లోటస్ స్పెషల్ బ్రాండ్ 16.05 కిలోగ్రాంలు	
టిన్ను 1 కి	55—50

కొబ్బరినూనె

క్వీలన్ యం. యస్. మిల్

ఎం. ఎస్. 16—06 కి.గ్రా	123—00

వేరుశెనగపిండి

70 కిలోగ్రాముల బస్తా

డి. ఎస్. ఆయిల్ కేక్ క్వాలిటీ	48-00

నువ్వుల నూనె

ఆగ్మార్క్ 17కిలోగ్రాం	80—50
చిల్లర ధర 1 కి గ్రా.	5—50

పందదార

(100 కిలోగ్రాములు)

పోపెన్ మార్కెట్ ధర	172—00 టు 174—00

హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, జులై 13:

శ్రీ కె. జయప్రకాశరావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్.

తెల్ల జొన్నలు	75—95
చట్టీ జొన్నలు	70—75
పచ్చ జొన్నలు	65—68
పసుపు	320—338
కందులు	110—120
ఎర్రకందులు	100—110
పెసలు	100—130
మినుపబలు	100—106
శనగలు	104-105
ఉలవలు	45—46
తెల్లనువ్వు	38—55
నల్లనువ్వు	66—68
తంబుదలు	48—50
మొక్కజొన్నలు	66-68
మిర్చి	400—480
పిండివండు	200—270
యెల్లిగడ్డ	175—200
ఉల్లిగడ్డ	35—38
గోధుమలు	100—110
కుసుమలు	145—146
నువ్వులు	250—290
ఆలతి పలుకు —పెద్దది	250—260
ఆముదాలు	138—140
పెద్ద కందిపప్పు	168—171
చిన్న కందిపప్పు	150—160
మినప పప్పు	149—152
పెసర పప్పు	148—150
సెనగపప్పు	118—122
సిరిశనగపప్పు	126—128
ధనియాలు	235—250
ఆలతికాయ	140—145

వెండి ధరలు:

సముద్రాల రామలింగయ్య చంద్రయ్య

1. వెండిధర 1 కిలో 490—00
2. వెండిధర 99 గ్రాములు 6—00

విజయవాడ మార్కెట్టు

విజయవాడ, జులై 13: విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందజేసిన 6—7—70 ఉత్పత్తిదారుల నుండి కొనుగోలుజేసిన వ్యవసాయపంటల టోకుధరలు (క్వింటాలు అనగా 100కిలోగ్రాములు లేదా 220పౌర పౌనులు) (సంచి ఖర్చులు, పన్నులు మినహా.)

ధాన్యం

గుడివాడ	నంబర్లు
కాకినాడ—కివిడి	
పార్వతీపురం	పన్నాలు

అక్కుళ్లు ధాన్యం

విజయవాడ	పాతవి
గుడివాడ	
కాకినాడ	
పార్వతీపురం	రాసులు

నంబర్లు బియ్యం

విజయవాడ	
గుడివాడ	
కాకినాడ : కివిడి	
పార్వతీపురం	పన్నాలు

అక్కుళ్లు బియ్యం

విజయవాడ	పాతవి
గుడివాడ	
కాకినాడ—కివిడి	
పార్వతీపురం	రాసులు

వేరుశెనగ కాయలు

విజయవాడ	
ఆదోని	
కదిరి	
చిత్తూరు	
అనంతపురం	
విజయనగరం	
తెనాలి	

వేరుశెనగ పప్పు

విజయవాడ	
ఆదోని	
కదిరి	
ఎర్రగుంట్ల	

వేరుశెనగ నూనె

విజయవాడ	520—00
గుంటూరు	507—50
ఆదోని	475—00
చిత్తూరు	490—00
అనంతపురం	500—00
విజయనగరం	520—00
తెనాలి	512—50

అవరాలు: కందులు

విజయవాడ	113—00
రాజమండ్రి	107—00
గుంటూరు	115—00
పార్వతీపురం	102—00

మినుములు

విజయవాడ	115—00
రాజమండ్రి	116—00
గుంటూరు	116—00
పార్వతీపురం	112—00
ఒంగోలు	126—00

పెసలు

విజయవాడ	108—00
రాజమండ్రి	116—00
గుంటూరు	105—00
పార్వతీపురం	125—00
ఒంగోలు	124—00

శనగలు

విజయవాడ	106—00
గుంటూరు	100—00

జీడిపప్పు

వేటపాలెం—అమెరికన్	1080—00
ఇండియన్	1000—00
బద్దలు	950—00
ముక్కలు	760—00
మోరి అమెరికన్‌రకం	1068—18
దేశవాళి	1022—72
బద్దలు	977—72
ముక్కలు	727—27

బెల్లము 1వ రకం

అనకాపల్లి	82—50
పిండూపురం	93—00
చిత్తూరు	80—00
తాడేపల్లిగూడెం	—
తుని	—

2-వ రకము

అనకాపల్లి	76—00
పిండూపురం	83—00
చిత్తూరు	70—00
తాడేపల్లిగూడెం	—
తుని	—

3-వ రకం

అనకాపల్లి	69—00
పిండూపురం	75—00
చిత్తూరు	58—00
తాడేపల్లిగూడెం	—
తుని	—

పసుపు కొమ్ములు

దుగ్గిరాల	265—50
కడప	243—00

దుంపలు

దుగ్గిరాల	255—00
కడప	244—00

పచ్చిమిర్చి లావురకం

విజయవాడ	70—00
ఏలూరు	50—00

పచ్చిమిర్చి-సన్నరకం

విజయవాడ	80—00
ఏలూరు	60—00
రాజమండ్రి	57—50

నువ్వులు

తుని నల్లవి	—

దొగాకు

విజయవాడ (ఉత్తరాది)	485—00

చింతపండు 1-వ రకం

పిండూపురం	240—00

2 వ రకం

హిందూపురం	220—00
చిత్తూరు	250—00

నిమ్మకాయలు. పెద్దవి 1000 కి

విజయవాడ	30—00
తెనాలి	22—00
ఏలూరు	40—00
పాలకొల్లు	25—00
నిడదవోలు	25—00

నిమ్మకాయలు-చిన్నవి

విజయవాడ	20—00
తెనాలి	13—00
ఏలూరు	25—00
పాలకొల్లు	12—00
నిడదవోలు	8—00

ప్రత్తి:

ఆదోని పొరం	—
ఆదోని లక్ష్మి	511—00

ఉల్లిపాయలు:

ఎర్లారి రకం

తాడేపల్లిగూడెం	40—00
హిందూపురం	42—00
కడప	39—61

పాటు రకం

హిందూపురం	70—00

ఆరు ఊరు రకం

తాడేపల్లిగూడెం	70—00

జొన్నలు

ఆనంతపురం—తెల్లవి	75—00
పచ్చవి	68—00
నరసరావుపేట—పచ్చవి	66—00

నెయ్యి

ఒంగోలు	1020—00
గుంటూరు	1010—00

మిర్చి బి 2 ఒకటవ రకం

గుంటూరు	485—00

బి 2 రెండవ రకం

గుంటూరు	450—00

కొబ్బరికాయలు 1000 కి

విజయవాడ పాతవి	480—00
విజయవాడ పాతవి	580—00
రాజమండ్రి కొత్తవి	460—00
రాజమండ్రి పాతవి	550—00
పాలకొల్లు కొత్తవి	500—00
పాలకొల్లు పాతవి	600—00

మిల్కు-ప్రాడెక్టు:

[illegible]	[illegible]
[illegible]	[illegible]

అఖిల భారత మెయర్ల సుందరీ కార్యవర్గ సమావేశం జులై 6 న న్యూఢిల్లీలో జరిగింది. కేంద్ర గృహనిర్మాణాలు, పట్టణ ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ కె. కె. షా అధ్యక్షత వహించారు. ఈ చిత్రంలో కేంద్ర సహాయమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తిని కూడా చూడవచ్చు.

బ్రహ్మపుత్ర నదికి వరదలు

10 వేల మందికి కష్టనష్టాలు

షిల్లాంగ్, జూలై 13: బ్రహ్మపుత్రా నది ఈసంవత్సరం అస్సాంలోని పెద్ద ప్రాంతాలలో చేసిన విపరీతంగా ప్రోసివేసినందున 10 వేల జనం కష్టనష్టాలు పాలయ్యారు.

సదియా, మజులి, జంజిముకు, బాగ్‌జార్ ధుబ్రీ, దక్షిణ సల్మారా, నీంకాబార్ ప్రాంతాలలో నదిబాగా కోత కోసిందని నిన్న ఇక్కడ అధికార రీత్యా తెలిసింది.

గత రెండు రోజులలో అభిచపూర్, సిబ్సాగర్, నౌగాంగ్ జిల్లాలలో బ్రహ్మపుత్ర, దాని ఉపనదులు పొంగి, సువిశాలమైన ప్రాంతాలలోనికి, జనమున్నచోటికి, ఇళ్ళు ముంచుకు లోనయ్యాయి. కొన్ని ప్రాంతాలలో రోడ్లపైగా వరద నీరు ప్రవహిస్తున్నందున వాహనాల రాకపోకలను నిల్పి వేయవలసి వచ్చి వచ్చింది.

నిన్న దిబ్రూగర్ వద్ద బ్రహ్మపుత్రానది వరద మట్టం ప్రమాదకరి స్థాయి కంటే ఎనిమిది అంగుళాలు హెచ్చుగా వుంది. శివ్సాగర్ జిల్లాలోని నేమతిపర్వత నది నీటిమట్టం దాదాపు ప్రమాదకరస్థాయికి చేరుకున్నది.

దిబ్రూగర్ వద్ద బ్రహ్మపుత్రలో పడవల రాకపోకలు నిల్పి వేశారు. పి. డబ్ల్యు. డి. సిబ్బంది అపాయశలు అప్రమత్తంగా ఉండి నదివరద కట్టలను కాపాడు తున్నారు.

లోహిత్ జిల్లాలోని లోహిత్, దిగారునదులు పొంగి, తేజా, సదియాల మధ్య రహదారినదు పాయాలు విచ్ఛిన్నమయ్యాయని నీఫారుంచి అందిన సమాచారం తెల్పుతోంది.

హైదరాబాద్, జూలై 13: కడపజిల్లా కమలాపురానికు చెందిన ఒక వ్యక్తిని ఆ గ్రామస్థులు ఆరుగురు దారి కాచి హత్య గావించారని ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి చేరిన సమాచారాన్ని అనుసరించి తెలుస్తున్నది. పాత తగాదా యీ దాడికి కారణమనుకుంటున్నారు.

కొత్తకాంగ్రెసు ప్రజావ్యతిరేక విధానాల ప్రతిఘటన

ప్రజాస్వామిక పక్షాలకు మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘం విజ్ఞప్తి

కలకత్తా, జూలై 13: కేరళలో అధ్యక్ష పాలన పంచ్రవర్గాన్ని బర్తరఫ్ చేయాలంటేనుకు, కేరళలోనూ, పశ్చిమబెంగాల్ లోనూ సత్వరం మధ్యంతర ఎన్నికలు జరిగేట్లు చూచేందుకు నిజమైన ప్రజాస్వామిక పక్షాలన్నీ ప్రజాస్వామిక ఉద్యమాన్ని నిర్మించాలని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కేంద్రసంఘం నిన్న విజ్ఞప్తి చేసింది.

ప్రజాస్వామిక పక్షాలు, వర్గాలు, వ్యక్తులు ఇందిరాగాంధి కాంగ్రెసు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, అభివృద్ధి నిరోధక విధానాలను ప్రతిఘటించాలని కూడా కేంద్ర సంఘం ఐదు రోజుల చర్చల అనంతరం నిన్న విడుదల చేసిన ఒక తీర్మానం సూచించింది.

మార్క్సిస్టు కార్యకర్తలపైన, వారిపట్ల సానుభూతి చూపేవారిపైన కేరళ, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అనుసరించబడుతున్న దమన నీతి విరమించాలని, వారిపై పెట్టబడిన కేసులను జాతి పెట్టిన వారంటులను ఉపసంహరించాలని, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని పెక్కు రాష్ట్రాలలో ఉన్న కేంద్ర రిజర్వు పోలీసు దళాలను తొలగించాలని, ప్రజాస్వామిక ఉద్యమాలను అణచి వేసేందుకు కేరళలో విధించిన నిర్బంధాన్ని సైన్యం నిలిపివేయాలని సంఘం కోరింది.

దేశంలో ప్రధాన రాజకీయ పరిణామాలను సంఘం సమీక్షించింది. సంస్థాగాంగ్రెసు, జన సంఘం, స్వతంత్రపార్టీలు కూటమితో పాటు దండిన ప్రజాస్వామిక శక్తులు, కొత్త కాంగ్రెసు అనుసరిస్తున్న పంథాకు, ఆ కూటమి పరాజయం పాలవక పోగా బలపడగలదన్న భయాన్ని గ్రహించాలని సంఘం విజ్ఞప్తి చేసింది.

పంజాబ్—జన సంఘం—స్వతంత్రపార్టీ కూటమి అక్కడి పరిస్థితులలో శౌర్య గోయల్ నాయకత్వాన ఏర్పడగలదా [illegible] ప్రజాస్వామిక పక్షాలు, వర్గాలు, వ్యక్తులు [illegible] చేయగలవని సంఘం [illegible] ఈ కూటమికి [illegible] ప్రత్యామ్నాయ [illegible] ప్రజాస్వామిక [illegible] ఉద్యమాలు [illegible] చేయగలవని సంఘం [illegible]

ఎడింబరోలో కామన్వెల్తు క్రీడల పోటీలు: గురువారం ప్రారంభం

ఎడింబరో (స్కాట్లాండ్), జులై 13:

ఈసారి కామన్వెల్తు ఆటలపోటీలు యిక్కడ జరుగనున్నాయి. ఈ క్రీడల పోటీలకు గత 40 ఏళ్ళ చరిత్రలోను రానంత మంది క్రీడాకారులు పోటీలో పాల్గొనేటందుకు వస్తున్నారు

42 దేశాలకు చెందిన 1960 మంది క్రీడాకారులు యీ పోటీలో పాల్గొంటున్నారు. ఈ కామన్వెల్తు దేశాల క్రీడల పోటీలను అంతర్జాతీయంగా "చిన్న ఒలింపిక్ క్రీడలు" అని వ్యవహరించడంకద్దు. తొగడ యీ పోటీలకు 1358 మంది మాత్రం హాజరైనారు. కాని యీ సారి యీ సంఖ్య 2 వేలదాకా పెరిగిపోయింది.

మొదట యీ క్రీడలు కేవలం "యింపీరియల్ క్రీడల పోటీలు" గానే వ్యవహరించే వారు. ఆసియన్ ఆఫ్రికన్ దేశాలకు స్వతంత్రం రావటంతో క్రమేపీ యీ పోటీలు కామన్వెల్తు పోటీలైనాయి.

ఈ సారి క్రీడలకు కూడా క్రీడాకారులు అన్ని దేశాలకన్నా యెక్కువ మందే వచ్చారు. 244 మంది బ్రిటన్‌నుంచి రాగా, కెనడా నుంచి 202 మంది భారత్ నుంచి 101 మంది, ఆస్ట్రేలియా నుంచి 132 మంది వచ్చారు. డొమినికన్ ద్వీపంనుంచి ఒకే ఒక్క క్రీడాకారుడు వచ్చాడు. అతని పేరు బారీ మార్ ఇగ్నాటియస్. ఇతను కత్తిసాము చేస్తాడు.

పోటీలలో విశేషం ఏమిటిఅంటె పరుగు పందాలు, ఎత్తు ఎగరడం, ఈతమున్నగునంశాలలో పోటీలు బ్రిటిషు పద్ధతి అడుగులు పౌనులు సెకన్‌లలోగాక మెట్రిక్ కొలతలైన మీటర్‌లు కిలోలు సెకన్‌లు ప్రమాణాలలో జరుగుతాయి. ఇది కొత్తదనం.

ఈ పోటీలు జూలై 25 దాకా జరుగుతాయి. ఈత, డైవింగ్, బాడ్మింటన్, బాక్సింగ్, సైక్లింగ్, కత్తిసాము. బరువుల ఎత్తుల, కుస్తీలు, పరుగు పోటీలు మొదలైనవి వుంటాయి. ఇంతకాలం యీ పోటీల్లో ఆధిక్యత ఇంగ్లండుకే దక్కుతూ వచ్చింది.

ఢిల్లీ మేజిస్ట్రేటు నిషేధపుటుత్తర్వులు

ఉపసంహరణకు ఆర్. ఎస్. ఎస్. విజ్ఞప్తి

బొంబాయి, జులై 13: బహిరంగ స్థలాలలో డ్రిల్లు చేయడాన్ని రెండు మాసాల పాటు నిషేధిస్తూ ఢిల్లీ జిల్లా మేజిస్ట్రేట్ "అన్యాయంగా జారీ చేసిన కట్టుదిట్టపు ఉత్తర్వు" ఉపసంహరించాలని రాష్ట్రీయ స్వయం సేవక సంఘం కేంద్ర కార్యవర్గం నిన్న విజ్ఞప్తి చేసింది.

"కేంద్రప్రభుత్వ సూచనపై జారీ చేయబడిన ఈ అక్రమ ఉత్తర్వు ఎవరినీ మభ్యపెట్టజాలదు. [illegible] కాంగ్రెసు ఇచ్చిన [illegible] ఆమోదించి ఈ చర్య తీసుకోవడం జరిగిందని తెలుస్తూనే ఉన్నది" అని రెండు రోజుల చర్చల అనంతరం కార్యవర్గం ఆమోదించిన తీర్మానం పేర్కొన్నది.

"అరాచకాన్ని బాహాటంగా ప్రచారం చేస్తూ, రాజ్యాంగాన్ని విధ్వంసం చేయడానికి పూనుకున్నవ్యక్తులను పార్టీలను మెచ్చుకుంటూ వారి సహకారాన్ని అర్థిస్తున్న ప్రభుత్వం దేశ స్వాతంత్ర్యాన్ని, సమగ్రతను పరిరక్షించేయడానికి దీక్ష వహించిన ఆర్.ఎస్.ఎస్. శాంతియుత కార్యకలాపాలను అణచివేయడానికి ప్రయత్నించడం వింతగా ఉన్నది" అని తీర్మానం వివరించింది.

విజయవాడ. రాజమహేంద్రవరం-జైభారత్-చిత్రాలయ
ప్రజాసమక్షం-
"ఇటువంటి వినోదభరిత చిత్రం ఈమధ్యకాలంలో రాలేదు!"
"హిందీ రాకపోయినా-ఈచిత్రం చూస్తే ఆనందిస్తాం!"
జితేంద్ర. వీనా-ముంతాజ్-ప్రాణ్ ముగ్గురు మెహమూద్‌లు
శత్రుఘ్న!
శత్రుఘ్న!
శత్రుఘ్న
మెహమూద్!
అబ్బ అందరూ అంబునాథుడు!
హోమ్‌జోగి
ఈస్ట్‌మన్‌కలర్
నాగభూషణ్ బాబే
SOVARAJ

కృతజ్ఞత

విజయవాడ దిదుర్గా కోఆపరేటివు అర్బన్ బ్యాంకిలిమిటెడ్

పాలకవర్గం ఎన్నికలలో నన్ను మా వర్గంలోని మిగతా ఆరుగురిని గెలిపించిన వోటరు మహాశయులందరకు కృతజ్ఞత. బ్యాంకి ఉపాధ్యక్షుడుగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న అధ్యక్షులు శ్రీ బొట్టా కొండలరావు గారికి మిగతా డైరెక్టర్లకు నా ధన్యవాదాలు.

ఈ ఎన్నికలలో నన్ను మా వర్గాన్ని గెలిపించడానికి రాత్రింబవళ్లు కష్టించి పనిచేసిన కార్యకర్తలకు మిత్రులకు శ్రేయోభిలాషులకు అభినందనలు. బ్యాంకి ద్వారా సభ్యులకు చేతనైన సేవచేయడానికి నా శక్తికొద్ది యత్నించగలనని హామీ యిస్తూ అభిమానులంతా తమ సహకారాన్ని అందజేయగలరని ఆశిస్తున్నాను.

విజయవాడ—1
9—7—70

సూకల రామారావు,
ఫోన్: 5932

శేఖరం వ్యవసాయంలో అందె వేసిన రైతు. ప్రతి పైరుకు కావలసిన గ్రోమోర్ ఎరువు, సకాలంలో వేసి లాభం పొందే శేఖరం గ్రోమోర్ తనకు సచ్చిందంటాడు.

ఎందుకో తెలుసా?

ఏటేటా పైర్లు పండించడం వలన భూమిలో తరిగే పోషక పదార్థాలు తిరిగి భర్తీ చేయక పోతే దిగుబడి తగ్గుతుంది. గ్రోమోర్ ఎరువులు, అమోనియా రూపంలో అందే నత్రజని, అంతా నీటిలో కరిగే భాస్వరామ్లం, సమానంగా ఎక్కువగా కలిగి వుంటంచేత పైర్లకు పూర్తి పోషణనిస్తాయి. గ్రోమోర్ ఎరువులు వరి, చెరకు, జొన్న, మిరప—అన్ని పైర్లకు తప్పక వాడి ఎక్కువ పండించండి.

గ్రోమోర్ పంటలు వుంటం వల్ల, వర్షాభావానికి, మొక్కజొన్న మొక్కజొన్న వేయడానికి, గొర్రెలతో వేయడానికి వీలుగా వుంటాయి. గ్రోమోర్ 22-22-11 లోని పొటాషు కూడా వీటిలో పూర్తిగా కరుగుతుంది.

గ్రోమోర్ ఎరువులకయ్యే ప్రతి రూపాయి ఖర్చుకూ కనీసం మూడు రెట్లు లాభం వస్తుంది. ఇకనుంచీ ఎరువు అని అడక్కండి. గ్రోమోర్ అనే అడగండి.

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0
గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 20-20-0
గ్రోమోర్ యన్.పి.కె. 22-22-11
గ్రోమోర్ యూరియా 46-0-0

కోరమాండల్ ఫెర్టిలైజర్స్

అదును తప్పినా, పదును తప్పినా ఫలితం దక్కదురా, అదునులోన

గ్రోమోర్

వాడితే పంట దక్కునురా!



చేనుకు చేవ, రైతుకు రొఖ్ఖం
చేకూర్చుటలో పెట్టింది పేరు— గ్రోమోర్

గ్రోమోర్ ఎరువుల వ్యాపార వివరములకు సంప్రదించండి:
ప్రధాన పంపిణీదారులు ఇ.ఐ.డి. ప్యారీ లిమిటెడ్, 66 రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్

AIYAR5-CE-34 Tel

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3
Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226